## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ 2లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 21, మార్చి, 2023 16 పేజీలు






## అట్టహాసంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

డోలు, ఒగ్గు, కోలాట విన్యాసాలతో భారీ ర్యాలీ

అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని దద్దమ్మలు

ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, రాజయ్య

2 లో..



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని దద్దమ్మలు బండి సంజయ్, రేవంత్‌రెడ్డిలు అని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య అన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారీ సంఖ్యలో డోలు, ఒగ్గు కోలాట విన్యాసాలతో జనగామ ఆర్‌టీసీ చౌరస్తా నుంచి ర్యాలీగా స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య నూతన కమిటీ చైర్మన్ బాల్దెసిద్దిలింగంకు స్వాగతం పలికారు.

## పరీక్షల రద్దుతో నిరుద్యోగుల్లో .. ఆందోళన

నిరాశకు గురి చేసిన ప్రశ్నాపత్రాల లీకేజి

ఆర్థికంగా నష్టపోయా మంటున్న అభ్యర్థులు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: గ్రూప్ 1 పేపర్ల లీకేజి వ్యవహారం బట్టబయలు కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యమే లీకేజికి కారణ మని బహిరంగంగా చెబు తున్నారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం చేసిన పని ఎంతో మంది నిరుద్యోగుల గొప్ప గొప్ప ఆశయాలు, ఆశలపై నీళ్లు పోసినట్లు అయింది. ఇప్పటి వరకు నాలుగు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు కమిషన్ ప్రకటించింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ), డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డిఏవో), ఏఈ అర్హత పరీక్షలు రద్దు చేస్తూ టిఎస్‌పిఎస్‌సి నిర్ణయించింది.



అన్ని పనులు పక్కకు పెట్టారు. అహర్నిశలు కష్టపడ్డారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టారు. ప్రైవేట్ ఉద్యోగాలు సైతం మానేసి పోటీ పరీక్షల ప్రిపరేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలని నిరంతరం శ్రమించారు. తల్లిదండ్రులు ఎంతో చెమటోడ్చి వ్యయప్రయాసలకు లోనై చదివించారు. తమ పిల్లలకు ఉద్యోగాలు రావాలని, మంచి ప్రయోజకులు కావాలని ఆశించారు. ఈ క్రమంలోనే

2లో...

## సిపిఐ మావోయిస్టు సానుభూతిపరులు అరెస్టు


2లో..

మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దు

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్



## రూ.220 కోట్లతో పులుసు బొంత



2 లో..

నీటి పారుదల అధికారులు ఖరారు చేసిన ముసాయిదా

ప్రాజెక్టు నిర్మిస్తే 17వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం

భద్రాద్రికొత్తగూడెం, ములుగు జిల్లాలో 75 గ్రామాలలో వ్యవసాయ ప్రగతి

శంకుస్థాపన దాక వచ్చి ఆగిన ప్రాజెక్టు పనులు

కేంద్ర జలవనరులు, అటవీ శాఖ క్లియరెన్స్

బీడు భూములుగా మారుతున్న వేలాది ఎకరాలు

# పరీక్షల రద్దుతో నిరుద్యోగుల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

ఖర్చుకు సైతం వెనుకాడకుండా పిల్లలను కోచింగ్‌లకు పంపి చదివింపించారు. పోటీ పరీక్షలు ఎంతో ఆత్మవిశాసంతో రాశారు. ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం కూడా వారికి ఏర్పడింది. ఎంతో కాలం తరువాత పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ప్రభుత్వం జారీ చేయడంతో అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవద్దనే ఉద్దేశ్యంతో అదే పనిగా చదువుతూ పరీక్షలు రాశారు. ఎంతో ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతీ యువకులు పేపర్ల లీకేజి వ్యవహారం బట్టబయలు కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షల పేపర్ల లీకేజికి సంబంధించిన వ్యవహారం ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో ఇంత తతంగం జరిగిందా అని ముక్కు మీద వేలేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పరిస్థితులు గమనిస్తున్న నిరుద్యోగ యువతీ యువకులు ఆవేదనకు గురై ఆందోళనకు దిగారు. ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం లీకేజికి కారణమని బహిరంగంగా చెబుతున్నారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం, ధనార్జన, లాభాపేక్ష కోసం చేసిన పని ఎంతో మంది నిరుద్యోగుల గొప్ప గొప్ప ఆశయాలు, ఆశలపై నీళ్లు పోసినట్లు అయింది. తీగ లాగితే డొంక కదిలినట్లు ఒక్కొక్క విషయం తెలుస్తుంటే గ్రూప్ - ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులు గుండెలు బాదుకుంటున్నారు. టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగ పరీక్ష పేపర్ల లీకేజి నిరుద్యోగులను తీవ్ర మనస్థాపానికి గురి చేసింది. ఇప్పటి వరకు నాలుగు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు కమీషన్ ప్రకటించింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ), డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డిఎవో), ఏఈ అర్హత పరీక్షలు రద్దు చేస్తూ టిఎస్‌పిఎస్‌సి నిర్ణయించింది. మరో మూడు పరీక్షలపై నిర్ణయం తీసుకోలేదు. ఈ ఏడాది జూన్ 11న గ్రూప్ - 1 ప్రిలిమ్స్ నిర్వహిస్తామని ఆ తరువాత మెయిన్స్ నిర్వహిస్తామన్నారు. పరీక్ష తేదీలు మాత్రం ఖరారు కాలేదు. మరో మూడింటిపై సందేహాలు కొనసాగుతున్నాయి. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేయడంతో నిరుద్యోగుల ఆశలన్నీ అడియాశలయ్యాయి.

చేస్తున్న ఉద్యోగాలు మానేసి అప్పు తెచ్చి కోచింగ్‌లు తీసుకోగా జరిగిన సంఘటనలు వారిని అయోమయ ంలో పడేశాయి. చంటి పాపలు ఉన్న మహిళలు సైతం పిల్లల ఆలనా పాలనా పక్కన పెట్టి అదే పనిగా చదవగా పరీక్ష రద్దుతో ఆందోళన చెందుతున్నారు. తిరిగి పరీక్ష నిర్వహణకు ఎంత కాలం పడుతుందో, ఇంకెన్ని రోజులు ప్రిపేర్ కావాలో అర్థం కావడం లేదంటున్నారు. ఇంతకు ముందున్న ఏకాగ్రత తిరిగి ప్రిపేర్ కావడానికి ఉండదంటున్నారు. 2011లో గ్రూప్ - 1 నిర్వహించారు. పలు కారణ్యాలతో 2017లో ఎట్టకేలకు నియామకాలు పూర్తిగావించారు. దశాబ్ద కాలం తరువాత గ్రూప్ - 1 నోటిఫికేషన్ జారీ చేయగా ప్రశ్నాపత్రాల లీకేజి తీవ్రంగా నష్టపరిచిందని నిరుద్యోగులు వాపోతున్నారు. తిరిగి పరీక్షలు నిర్వహిస్తే అర్హత సాధిస్తామా అనే సందేహం వారి నుండి వ్యక్తమతుంది. ఈ నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని పలుచోట్ల ఆందోళనలు చేశారు. ఆందోళనకారులను, పరీక్షలు రాసిన అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేశారు. ఇంత దారుణంగా ప్రశ్నాపత్రాల లీకేజి ఎప్పుడూ కాలేదంటున్నారు. నిరుద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ వయోపరిమితి దాటిపోతుందని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసి తీపి కబురు చెప్పింది, నిరుద్యోగులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పోటీ పరీక్షలకు ధరఖాస్తులు చేసుకుని ఉద్యోగాలు సాధించాలని నిరంతర ం శ్రమించారు. ప్రశ్నాపత్రాల లీకేజి వారిని తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. లీకేజిని అరికట్టడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవడంతో మరింత కాలం నిరీక్షించాలంటున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆశించిన నిరుద్యోగులకు ప్రస్తుతం చోటుచేసుకుంటున్న సంఘటనలు వారిని నిరాశ నిస్పృహల్లోకి నెట్టివేశాయి. ప్రశ్నాపత్రాలు లీకవుతుండడంతో టిఎస్‌పి ఎస్‌సిపై నిరుద్యోగులు నమ్మకాన్ని కోల్పోతున్నారు. ఎంతో పకడ్బందీగా, కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించి ప్రతిభకు పట్టం కట్టాల్సింది పోయి ప్రశ్నా పత్రాల లీకేజి పరంపర కొనసాగడంతో నిరుద్యోగులు అసంతృప్తి చెందు తున్నారు. ప్రభుత్వం, కమీషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రూ.220 కోట్లతో పులుసు బొంత

తాడ్వాయి, ప్రభాతవార్త :

ఆదివాసీలు నివసించే ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం రంగాపురం సమీపంలో పులుసు బొంత ప్రాజెక్టు ఖరారు అయినట్లు అయ్యి నిలిచిపోయింది. రూ.220 కోట్లతో నిధులు మంజూరు చేస్తూ నీటి పారుదల శాఖ అధికారులు ముసాయిదా ఖరారు చేశారు. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపించగా త్వరలోనే ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేద్దామని నిశ్చయించారు. కానీ దేవుడు వరం ఇచ్చినా పూజారి గుడిలోకి రానివ్వని చందంగా ప్రాజెక్టు పరిస్థితులు మారాయి. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే 17వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, రంగాపురం సర్పంచ్ ఇర్పా అశ్విని, సూర్యనారాయణ, ప్రస్తుత ఎంపీటీసీ ఇర్పా చిన్నరామయ్య, పలు దఫాలుగా ములుగు జిల్లా కలెక్టర్‌కు, అటు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు నివేదికలు సమర్పించారు. ఈ విషయంపై ప్రభుత్వ విఫ్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు దృష్టికి కూడా తీసుకువెళ్ళారు. మాజీ జడ్పీటీసీ ఇర్పా వెంకటయ్య 20 సంవత్సరాలుగా పులుసుబొంత ప్రాజెక్టు కోసం విశేషంగా కృషి చేశారు. రెండు జిల్లాల కలెక్టర్‌లను ఒక తాటిపైకి తీసుకువచ్చి సీఎం వద్ద పులుసుబొంత ప్రాజెక్టు ఫైల్‌ను దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం సైతం అందుకు అంగీకరించింది. కేంద్ర జలవనరుల శాఖ, అడవి శాఖ ఇరువురు కలిసి మూడు నెలలు పాటు సర్వేలు నిర్వహించారు. అడవికి ఎలాంటి నష్టం లేదని, పులుసుబొంద ప్రాజెక్టు నిర్మించుకోవచ్చునని, ఆదివాసీల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహద పడుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చారు. నీటి పారుదల శాఖ అధికారులు ఈక్రమంలో శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నాలు చేశారు.

ఈ లోపల అనివార్య కారణాల ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రాజెక్టు నిర్మాణం పనులు నిలిచిపోయాయి. రూ.220 కోట్లతో ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించేందుకు కృతనిశ్చయంతో ఉంది. ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకుపోయినట్లు అయితే త్వరలోనే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభం అవుతాయని పలు గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు జిల్లాలోని 76 గ్రామాలలో వ్యవసాయ ప్రగతి జరుగుతుందంటున్నారు.

# అట్టహాసంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అధ్యక్షతన నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి నాగేశ్వర శర్మ ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తెలంగాణ పన్నుల రూపేణ కేంద్ర ప్రభుత్వం వద్దనున్న రాష్ట్రం నిధులపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరాలేకపోయి రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని దద్దమ్మలు బండి సంజయ్, రేవంత్‌రెడ్డిలు అని, వారు కళ్లుండు చూడలేని కబోదులుగా మారరని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సాగు, తాగునీటి ఎద్దడితో గ్రామాలు ఎడారిగా మారి వలసలకు వెళ్లారని, నాడు సోయిలేనిపాలకులు నేడు రాష్ట్ర సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పట్టణాలు విలసిల్లుతున్నాయన్నారు. కరెంటు కష్టాతు, సాగు,తాగునీరు అందుతుందని, అలాగే పెళ్లీడుకు వచ్చిన బిడ్డలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లాంటి పథకాలతో ఆదుకుంటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పోరేట్ వైద్యం అందిస్తున్నారని, రైతులకు రైతుబంధు, భీమా, చేనేత కార్మికులకు బీమా, ముదిరాజ్‌లకు ఉచిత చేప పిల్లల పంపిణీ లాంటి పథకాలతో అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ నర్సింగ్‌కాలేజీ ఏర్పాటు చేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం ముందుకు దూసుకపోతుందన్నారు. ఈఘనత కేసీఆర్ ఒక్కరికే దక్కుతుందన్నారు. రాష్ట్ర సీఎం కేసీఆర్ రైతుపక్షపాతిగా అంబేద్కర్‌ఆలోచన విధానంతో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేయడమే కాకుండా వైట్‌హౌస్‌ను తలదన్నే విధంగా తెలంగాణ సచివాలయాన్ని నిర్మించి దానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కల్పిస్తున్నారని, వాటిని దేశవ్యాప్తంగా అమలు పరిచేందుకోసమే బీఆర్‌ఎస్‌పార్టీ అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు మరోమారు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బాల్దె విజయ సిద్దిలింగం, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్‌గుప్తా, జడ్పీటీసీ నిమ్మతి దీపిక, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.








# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ప్రజావాణిలో ద్వారా సేకరించిన దరఖాస్తులకు సంబందించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబందించిన వచ్చిన దరఖాస్తులను కలెక్టర్, డీఆర్వో వాసుచంద్ర, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్‌లు, ఇట్టి దరఖాస్తులను తీసుకొని వీటిపై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 82 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు.

# సిపిఐ మావోయిస్టు సానుభూతిపరులు అరెస్టు



ములుగు జిల్లా ప్రభాతవార్త:

ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామచంద్రాపురం గ్రామ శివారులో సోమవారం సాయంత్రం 5:30 గంటలకు, వాహన తనిఖీ చేస్తున్నప్పుడు విశ్వసనీయ సమాచారంపై కారు, బైక్‌పై ప్రయాణిస్తున్న అనుమానాస్పదంగా ఉన్న ఐదుగురిని ములుగు పోలీసులు పట్టుకున్నారు. అనుమానాస్పదంగా ఉన్నవారి వాహనాలను తనిఖీ చేయగా పేలుడు పదార్థాలు, ఐఈడీ మెటీరియల్‌లోని లోహ భాగాలు, సీపీఐ(మావోయిస్ట్) పార్టీ విప్లవ సాహిత్యంతో పాటు కొన్ని మందులను పోలీసులు గుర్తించారు.

నిందితులను విచారించగా కొంత కాలం క్రితం ఇతర నిందితులతో కలిసి నిషేదిత సీపీఐని కలిశామని చెప్పారు. మావోయిస్టు గ్రూపు ప్రధాన నాయకుడు దామోధర్, కొంతమంది దళ సభ్యులు తమ భూ సమస్యలను పరిష్కరించడం కోసం నిషేదించబడిన సీపీఐ మావోయిస్టు గ్రూపు విప్లవ భావజాలానికి ఆకర్షితులయ్యారు. సీపీఐ మావోయిస్టు పార్టీ నేతలు చంద్రన్న, దామోధర్‌పై నిషేదం విధించేందుకు వీరంతా క్రియాశీలకంగా పనిచేస్తున్నారని వెల్లడించారు. నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ నేత దామోధర్ సూచనల మేరకు నిందితులు కొన్ని పేలుడు పదార్థాలు, విప్లవ సాహిత్యం, మందులను సేకరించి వారికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు.

కూంబింగ్ ఆపరేషన్ల కోసం అడవికి వచ్చిన పోలీసులను చంపాలనే ఉద్దేశ్యంతో ధామోధర్ ప్రణాళిక వేశారని తెలియజేశారు. పట్టుబడిన వారిలో అందె రవి, శ్రీరామోజు మనోజ్, దిడ్డి సత్యం, శ్రీరామోజు భిక్షపతి, అనసూరి రాంబాబు, ఘనపురం చంద్రమౌళి, ఘనపురం పృధ్వీరాజ్ లుగా గుర్తించామని, వీరు జయశంకర్‌భూపాలపల్లి, వరంగల్ జిల్లాలకు చెందిన వారని తెలిపారు. వీరి వద్ద నుండి ఐఈడీఎస్ -45 ఇనుప భాగాలు, కార్డెక్స్ వైర్ -10 మీటర్లు, డిటోనేటర్లు -02, బ్యాటరీ -01, విప్లవ సాహిత్యం -04, సీపీఐ (మావోయిస్టు) పార్టీ యొక్క అనారోగ్య యుజీ క్యాడర్‌లకు ఉద్దేశించిన మధుమేహం, ఇతర అనారోగ్యాలకు మందులు, కారుబేరింగ్ (టీఎస్ 11ఈవై 0306 .. వైట్ కలర్ కియా సెల్టోస్) '1, హోండా మోటార్ బైక్ బేరింగ్ నెంబర్ : టీఎస్25ఏ1007 (నలుపు రంగు)01, మొబైల్ ఫోన్‌లు -08, నగదు రూ.4140లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ సంఘటన ఆధారంగా ములుగు జిల్లా పీఎస్ వెంకటాపురంలో కేసు నమోదైందని, సీఆర్ నెం.39/2023, యూ/సెక్షన్ 120(బీ), 143, 307 ఐపీసీ ఆర్/డబ్ల్యూ), టీఎస్‌పీఎస్ చట్టంలోని సెక్షన్ 8(1)(2), ఈఎస్ చట్టంలోని సెక్షన్ 5, యూఏపీఏ యొక్క 10,13,18 చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం మాట్లాడుతూ .. నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి ఎవ్వరూ సహకరించవద్దని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని ప్రజలందరికి కోరారు. సీపీఐ (మావోయిస్టు) పార్టీ నాయకులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తామనే సాకుతో అమాయకులను పిలిపించి వారితో పేలుడు పదార్థాలు, ఇతర సరుకులు సరఫరా చేయించి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని, ప్రజలు దీనిని గమనించి మావోయిస్టులకు సహకరించవద్దని కోరారు. ఈ సమావేశంలో ములుగు, భూపాలపల్లి ఓఎస్‌డీ అశోక్‌కుమార్, ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త, సీ.ఐ వెంకటాపురం శివప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే డ్రైనేజి నిర్మాణ పనులు చేపట్టాలి

**-రసబసగా మారిన గ్రామ సభ**
**-తాత్కాళిక పనులను యుద్ధ ప్రాతిపాదికన చేపట్టిన సర్పంచ్**



**నల్లబెల్లి ప్రభాతవార్త :**
నల్లబెల్లి మండల కేంద్రంలోని ఇటీవల కోట్ల రూపాయల నిధులతో పక్కా రోడ్ల విస్తరణ పనులను ప్రభుత్వం చేపట్టింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని రహదారి అభివృద్ధి అయిందే తప్పా సైడు డ్రైనేజి లేకపోవడంతో అక్కడక్కడ నిలిచిన మురికి నీరుతో జనావాసాల్లో దుర్వాసన ఏర్పడడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు సైడు డ్రైనేజిలు సరిగ్గా లేకపోవడంతో లోతట్టు ప్రాంతంలో పాటు ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న ఇండ్లలోని మురికి నీటితో పాటు వర్షపు నీరు చేరడంతో సంబందిత బాధితులు ఇబ్బందులు పడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన ఈ సమస్యపై నిర్వహించడంతో మండల కేంద్రం వాసులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాల్సిందేనని వీటితో పాటు ఎలాంటి ఒత్తిళ్లకు లొగకుండా సైడు డ్రైనేజి నిర్మాణం తక్షణమే నిర్మించాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది కావాలనే రోడ్డు విస్తరణ పనులకు అడ్డుకుంటూ అభివృద్ధిని కుంటు పడేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఇండ్లలోకి నీరు వెళ్లిన బాదితుల విషయంలో వారి ఇబ్బందులను పాలకులు పట్టించుకోరా అని పలువురు గ్రామ సభ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, వార్డు సభ్యులు, ఎంపిటిసి జన్ను జయరావులు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న గృహస్తులకు డ్రైనేజికి అడ్డుగా ఉన్న ప్రాంతాలలో వచ్చే నెల ఐదు లోపు రోడ్డుకు సంబందించిన విస్తరణ సూచిక వరకు స్వచ్చందంగా తొలగించుకోవాలని లేని పక్షంలో సంబందిత గుత్తేదారు ద్వారా తొలగించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ సర్వ సభ్యులు తీర్మాణం చేశారు. మొత్తంగా సర్పంచ్ జోక్యంతో బాదితులతో పాటు గ్రామస్తులు శాంతించారు.

యుద్ధ ప్రాతిపాదికన చేపట్టిన పనులు....

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్నా గృహాలకు సైడు డ్రైనేజి లేక వర్షపు నీరు, మురికి నీరు చేరడంతో బాదితులు ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఇది గమణించిన స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం వెంటనే జేసీబీతో రోడ్డుకు ఇరువైపులా ఎక్కడెక్కడ సమస్య ఉందో అక్కడ డ్రైనేజి ఏర్పాటు కోసం తాత్కళికంగా వర్షపు నీరు, మురికి నీరు వెళ్లేందుకు డ్రైనేజి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ ఐదో తేది లోపు డ్రైనేజికి అడ్డుగా ఉన్న గోడలు, ఇండ్లను తొలగించాలని దీనికి అందరు సహకరించాలని సర్పంచ్ నానబోయిన రాజారాం కోరారు. మొత్తంగా వెంటనే డ్రైనేజి పనులు చేపట్టిన సర్పంచ్ రాజారాంను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి నుండే గృహలక్ష్మిని ప్రారంబిద్దాం



**చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త**
ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నటువంటి గృహలక్ష్మి కార్యక్రమం నర్సంపేట నియోజక వర్గం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామం నుండే తొలి సారిగా ప్రారంభిద్దామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ పెరమాండ్ల శ్రీధర్‌రెడ్డితో పాటు పొలాటి రాంరెడ్డి, పొలాటి రాకేష్, ఎండి.బందెల్లి, రాజిరెడ్డి, రఘుపతి రెడ్డితో పాటు సుమారు 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. దీనికి అనుగుణంగా పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఉప్పరపల్లి గ్రామానికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. మిగతా గ్రామాలకంటే బిన్నంగా ఈ గ్రామానికి బీటీ రోడ్లు, పల్లె దావఖాన, పాఠశాల అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించామన్నారు. ఇప్పటి వరకు ఉప్పరపల్లి అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. గ్రామస్తులంతా ఐక్యతను చాటుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత పాలకులు గ్రామాన్ని పూర్తిగా సర్వనాశనం చేశారన్నారు. గ్రామ స్థాయి నుండి కొత్త పాత అనే తేడా లేకుండా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు.

**కోనాపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం...**

కాగా మండలంలోని కోనాపురం గ్రామంలో ఎమ్మెల్యే పెద్ది పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూపాయలు 50లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోనాపురం గ్రామం సైతం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వెల్దె సుజాత, ఎంపిటిసిలు విజేందర్‌రెడ్డి, మహేందర్, సొసైటి చైర్మన్ మురహరి రవి, అందె వెంకటరాములు, దొంగల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ముగ్గురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

**వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్**






**వరంగల్ క్రైం ప్రభాతవార్త మార్చి 20:**
ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాల నుండి వరంగల్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ మిల్స్‌కాలనీ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంభందించి వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి. రంగనాథ్ సోమవారం కమీషనరేట్ కార్యాలయం పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు సోమవారం తెల్లవారు జామున వరంగల్ శివారులో తనికీలు నిర్వహించి ఖమ్మంపాటి సుమంత్, పాకాల సాయికుమార్, ములుగు వికాస్ ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుండి 3కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఒక న్యూటీ ని అదుపులోకి తీసుకున్నారు. వీరు తెలిపిన సమాచారం మేరకు 15మంది గంజాయి విక్రయించే వారిని సమారు 50మందిని వినియోగించే వారిని గుర్తించి నట్లు తెలిపారు. క్రయ విక్రయాలు ఎక్కువగా నగర శివార్లల్లో జరుగుతున్నాయని ఎవరికైనా సమాచారం తెలిస్తే సంబందిత పోలీసులకు ఇవ్వగలరని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. గంజాయికి అలవాటు పడిని వారిలో ఎక్కువగా యువకులు ఉండడం అత్యంత భాధాకరం అని తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో ఎప్పటికప్పుడు వారి కదలికలను గమనించాలని వారి ప్రర్తనపై దృష్టి సారించాలని లేకుంటే మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారినంకా చేసేది ఏం ఉండదని హెచ్చరించారు. వరంగల్ కమీషనరేట్ గంజాయి రహిత నగరంగా మారాలంటే ప్రభేత్వ అధికారులతో పాటు ప్రజలు సామాజిక వేత్తలు ప్రజా సంఘాలు సహాయ సహాకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈకేసులో నిందితులఎను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎసిపి డా.జితెంధర్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్స్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మిల్స్‌కాలనీ ఇన్స్‌పెక్టర్ ముస్క శ్రీనివాస్, తదితర సిబ్బందిని అభినందించారు.

## నేరాలు-దారుణాలు

# విదుద్ఘాతంతో మరణించిన 9 గొర్రెలు

**పెంపకందారు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**



**నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త**
మండలంలోని ముగ్ధుంపురం గ్రామానికి చెందిన పల్లకొండ రమేష్ గొర్రెలు విద్యుద్ఘాతంతో మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బాధితున్ని పరామర్శించి ఆదు కుంటామని తెలిపారు. అనంతరం విద్యుత్ అధికారులతో మాట్లాడి బాధితుడికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నష్టపరిహారాన్ని అందేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు విద్యుత్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వే బిల్ మోసగాళ్లు అరెస్ట్

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కేటుగాళ్లు**
**వ్యూహాత్మకంగా అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్**

**వరంగల్ క్రైం ప్రభాతవార్త మార్చి 20:**
నకిలీ వేబిల్లులతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నలుగురు ఇసుక మాఫియా కేటుగాల్లను వరంగల్ టాస్క్‌ఫోర్స్ మట్వాడా పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వివరాలు వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ సోమవారం కమీషనరేట్ కార్యాలయం పాత్రికేయుల సమావేశంలో వెల్లడిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఏదుల కిరణ్ కుమార్(37), ములుగు జిల్లాకు చెందిన షేక్ ఇమ్రాన్(28), హైద్రాబాద్ ఉప్పల్‌కు చెందిన గంట ప్రధీప్ రెడ్డి(28), హన్మకొండ జిల్లాకు చెందిన మంచిల్ల వెంకటేశ్(22) నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశారు. నిందితుల నుండి 65 నకిలీ వేబిల్లులు, 16స్టాంపులు, 16లారీలు, 10సెల్‌ఫోన్లు, ఒక కీ ప్యాడ్ ఫోన్, ఒక ల్యాప్‌ట్యాప్, 41వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరు వరంగల్, కరీంనగర్, నల్గొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని క్వారీల నుండి అక్రమంగా ఇసుక రవాణా కోసం నకిలీ వేబిల్లులు తయారు చేయించి గతమూడు సంత్సరాలుగా వారు ఉపయోగించుకుంటూ ఇతర లారీల ఓనర్లకు విక్రయిస్తూ ఇప్పటి వరకు 1700వందల వరకు నకిలి వేబిల్లులు తయారు చేసినట్లు విచారణలో తేలిందని అన్నారు.

**ప్రభుత్వ ఖజానాకు గండీ:**

ఈ నకిలీ వేబిల్లుల వ్యవహారంలో సంధీప్ రెడ్డి, రాజ్‌గోపాల్ గౌడ్, చరణ్ గౌడ్, రాకేశ్ ఇమ్రాన్‌లకు ముఠాలోని కిరణ్‌కుమార్ బిల్లులు తయారు చేసి వీరికి ఇచ్చేవాడని వాటిని లారీల ఓనర్లు ఉపయోగించి ఇసుక రవాణ కొనసాగించారు. అధికారుల అంచనా మేరకు ఈ మూడుసంవత్సరాల్లో సుమారు 30కోట్ల వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి పడి ఉండచ్చుని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండడానికి ఇసుక క్వారీలను గుర్తించి అడిషనల్ డైరెక్టర్ మైన్స్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, టిఎస్ఎండిసి అధికారులు టెండర్స్ ఆహ్వానించి అర్హత కలిగిన ఏదో ఒక ఏజెన్సీకి అప్పజెప్పుతారు. వారు మైనింగ్ ప్లాన్, ఎన్విరాన్‌మెంట్, ఫొల్యూషన్ బోర్డు, సంభందిత డిపార్ట్‌మెంటుల ఆదారంగా ఇసుక క్రయ విక్రయాలకు ఆర్డర్ ఇస్తారు. సమయంలో ఉపయోగ పడే వే బిల్లులను నికిలీవి తయారు చేయించి సంభందిత చెక్ ఫోస్ట్ అధికారులను మోసాలకు పాల్పడ్డారు.ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్స్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మట్వాడా, కెయుసి, ధర్మాసాగర్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు.

# బాలికపై అత్యాచార యత్నం కేసు నమోదు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 20:**
మండల కేంద్రంలోని రాంనగర్ గ్రామానికి చెందిన ఓ బాలికపై అత్యాచార యత్నం ఘటన చోటుచేసుకుంది. వంగర ఎస్సై నీలోజు వెంకటేవ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం రాంనగర్ గ్రామానికి చెందిన గోనెల సురేశ్ గత కొంతకాలంగా ప్రేమిస్తున్నానని వేధిస్తూ శనివారం గ్రామానికి చెందిన ఓ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడగా బాలిక బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# కాటారం వార్త

# వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-ప్రజాసంఘాల నాయకుల డిమాండ్**

*మల్హర్‌రావు, మార్చి 20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వడగండ్ల వానలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని ఆయా మండలాల్లో మిర్చి, మొక్కజొన్న, మామిడి తదితర పంటలు వడగండ్ల వానలతో పంట రాలి పోయి చెట్లు నేలకొరిగి తడిసి ముద్దయిపోయాయని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆకాల వర్షాలకు, చీడ పీడలకు గురైన పంటలకు నష్ట పరిహారం ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వడానికి రూ.188కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన కూడా రైతులకు ఈప్రభుత్వం రైతులకు ఇవ్వలేదని అలాగే పంట భీమా సైతం అమలు చేయడం లేదని విమర్శించారు. ఇందులో కౌలు రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని, ఇప్పటికైనా వడగండ్ల వానలతో పంటలు నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వారితోపాటు బుర్రి కుమార స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బపేటలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*మల్హర్‌రావు, మార్చి 20, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మండలంలోని దుబ్బపేట గ్రామ పంచాయతీలో సోమవారం సర్పంచ్ అజ్మీర ప్రమీల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా కంటి వెలుగు శిబిరాన్ని గ్రామంలోని 18సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, అప్తాజిస్టులు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఆశా వర్కర్లు, సెర్ఫ్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నర్సరీల్లో మొక్కలు చనిపోకుండా చర్యలు చేపట్టాలి

**-కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

*కాటారం, మార్చి 20, ప్రభాతవార్త*



నర్సరీలలోని మొక్కలు చనిపోకుండా చర్యలు చేపట్టాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మద్దులపల్లి, కొత్తపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో గల నర్సరీలను యంపిడిఓ సందర్శించారు. నర్సరీలలో గల మొక్కలు చనిపోకుండా ఉదయం, సాయంత్రం ప్రతి రోజూ రెండు పూటలా నీరు పట్టాలని అన్నారు. బ్యాగులలో మొక్కలు నాటని వద్ద లోకల్ సీడ్‌లను, పూల చెట్లను విత్తాలని సూచించారు. అదేవిధంగా నర్సరీల్లో మొక్కలు 100శాతం బ్రతికే విధంగా చూడాలన్నారు. మద్దులపల్లిలో జాతీయ రహదారికి ఇరు ప్రక్కల గల మల్టీ లేయర్ ప్లాంటేషన్ను యంపిడిఓ సందర్శించి పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, వాచర్‌లు తదితరులు ఉన్నారు.

## ఆధార్ అప్డేషన్ కేంద్రాన్ని పరిశీలించిన యంపిడిఓ

*కాటారం, మార్చి 20, ప్రభాతవార్త*

మండలంలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని సోమవారం కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధార్ అప్డేషన్ను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. 2016సంవత్సరం కంటే ముందు ఆధార్ తీసుకున్న వారు వారి యొక్క ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆధార్ కేంద్రం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ అభివృద్ధిపై ఏకగ్రీవ తీర్మాణం

*కాటారం, మార్చి 20, ప్రభాతవార్త*



కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పెండ్యాల మమత-మనోహర్ అధ్యక్షతన పాలకవర్గంతో సోమవారం మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులపై ఏకగ్రీవ తీర్మాణాలు చేసుకున్నట్లు వెల్లడించారు. మార్కెట్ కమిటీ యార్డ్ చుట్టూరా ప్రహరీ గోడను పూర్తి చేయాలని అన్నారు. మార్కెట్ భూమి 12.09కొలిచి హద్దులు నిర్ణయించాలని ఛైర్‌పర్సన్ మమత ఆధ్వర్యంలో కాటారం తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అలాగే మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రధాన రహదారి నుంచి కార్యాలయం వరకు సీసీ రోడ్లు నిర్మించాలని నిర్ణయించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ కార్యదర్శి, డిఎంఓ కనక శేఖర్, వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు

*రేగొండ, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలో గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వర్షానికి వివిధ గ్రామాలలో నష్టం వాటిల్లిన పంటలను వ్యవసాయాధికారితో పాటు ఏఈఓలు సోమవారం పరిశీలించారు. ప్రాథమిక అంచనా ప్రకారం మొక్క జొన్న 455ఎకరాలు, మిరప 175ఎకరాలు, మామిడి 25ఎకరాలు విస్తీర్ణాన్ని అధికారులు అందించిన సమాచారం మేరకు నివేదికను అందజేసినట్లు వ్యవసాయాధికారి వాసుదేవరెడ్డి తెలిపారు.

## పంటలు కోల్పోయిన రైతులను ఆదుకోవాలి

**-ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నేరేళ్ల ఓదేలు**

*చిట్యాల, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలో గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానకు మండలంలోని రైతాంగం పంటలను కోల్పోయి దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నేరేళ్ల ఓదేలు మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని పలు గ్రామాలను సందర్శించి, నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అందే సమయంలో వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు మనోధైర్యాన్ని కల్పించేందుకు ఎకరాకు రూ.50వేలు చెల్లించి ఆదుకోవాలని ఓదేలు డిమాండ్ చేశారు.

## రక్తహీనతను నివారించాలి

**-ఎంపిపి దావు వినోద**

*చిట్యాల, మార్చి 20, ప్రభాతవార్త*



వ్యాధుల నివారణ కోసం కిషోర బాలబాలికల్లో, గర్భిణీల్లో రక్తహీనతను నివారించేందుకు చర్యలు చేపట్టాలని ఎంపిపిద ఆవు వినోద-వీరారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో సూపర్‌వైజర్ జయప్రద అధ్యక్షతన పోషణ పక్వాడ కన్వర్జెన్సీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి హాజరై మాట్లాడారు. రక్తహీనత వల్ల ఇమ్యూనిటీ పవర్ తగ్గుగ్గుందని. దీని వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, ప్రోటీన్లు కలిగిన పౌష్టికాహారంతో రక్తహీనతను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అనంతరం సూపర్‌వైజర్



జయప్రద మాట్లాడుతూ..రక్తహీనత నివారణ కోసం నేటి నుండి ఏప్రిల్ 3వరకు ఐదు శాఖల అధికారులతో రక్తహీనత నివారణపై ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమం విజయవంతం కోసం అందరూ సహకరించాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో ఒడితల పిహెచ్‌సీ వైద్యురాలు మౌనిక, ఐకేపి అధ్యక్షురాలు నవత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దాడికేసులో పలువురిపై కేసు నమోదు

*మహాముత్తారం, మార్చి 20, ప్రభాతవార్త*

మండలంలోని మాదారం గ్రామానికి చెందిన వ్యక్తులు మహాముత్తారంకు వివాహానికి హాజరై తిరగ వెల్తున్న క్రమంలో మహాముత్తారం నేతకాని వాడలో మాదెం తరుణ్ మరికొందరూ వ్యక్తులు అడ్డుకొని వారితో గొడవ పడినట్లు పోలీసులు తెలిపారు. ఇట్టి గొడవలో మాదెం తరుణ్ మాదారం గ్రామానికి చెందిన బచ్చల శ్రీనుని కర్రతో కొట్టగా తలకు గాయాలైనట్లు తెలిపారు. బచ్చల శ్రీనుతో ఉన్న హరికృష్ణ, పోచయ్యలను చేతులతో కొట్టినట్లు తెలిపారు. బచ్చల శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ మాదెం తరుణ్ మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

చిట్యాల, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలో గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను సోమవారం ఏడిఏ విజయభాస్కర్, ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్ స్థానిక సర్పంచ్‌లతో కలిసి పరిశీలించారు. మండలంలోని చల్లగరిగ, ముచినిపర్తి, భావుసింగ్‌పల్లి, గోపాలపురం, కైలాపూర్, చింతకుంట రామయ్యపల్లి, రామచంద్రాపూర్, తిరుమలాపూర్ గ్రామాలను సందర్శించి నష్టపోయిన మొక్కజొన్న, మిర్చి, వరి, అరటి పంటలను పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని సూచించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మండలంలో 930ఎకరాల మొక్కజొన్న, 1020ఎకరాల మిర్చి, 30ఎకరాల వరి పంటలు



నష్టపోయినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని, ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే తదుపరి రైతుల వారీగా పూర్తి సర్వే చేయడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సునీల్, ఏఈఓలు రమణ కుమార్, సన్నీ, సందీప్, సుమంత్, రూపిక, సర్పంచ్‌లు నందికొండ కవిత పాపిరెడ్డి, కర్రె మంజుల అశోక్ రెడ్డి, దుప్పటి రజిత శ్రీనివాస్, నారాయణ రావు, చింతల శ్వేత సుమన్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గణపతి, మాజీ సర్పంచ్ కూర మైపాల్ రెడ్డి, రైతులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ గుర్తింపు

## అభినందనలు తెలిపిన ప్రముఖ వైద్యనిపుణులు, కార్పొరేటర్లు

ప్రభాతవార్త-పోచమ్మ మైదాన్:

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ గుర్తింపు లభించింది. ఏటా ఇచ్చే జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు గుర్తింపు నేషనల్ క్వాలిటీ అశ్యురెన్స్ సంస్థ ఈ సంవత్సరం దేశాయిపేట పట్టణ ఆరోగ్య కేంద్రానికి దక్కిందని ప్రపంచంలో ఉత్తమ సేవలు అందించే ఆసుపత్రిగా తయారు చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మండలి ద్వారా నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సంస్థను ఏర్పాటు చేసి ఉత్తమ సేవలు, ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్న ఆసుపత్రులను దేశవ్యాప్తంగా గుర్తించి జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల పత్రాలను ఇస్తున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి 6,7 తేదీలలో ఢిల్లీ నుండి వచ్చిన నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్స్ బృందం పరిశీలనలో రాష్ట్రంలో నాలుగు ఆసుపత్రులను ఈ ప్రమాణాల క్రింద గుర్తించడం జరిగింది. ఈ



మేరకు సోమవారం జాతీయ ఆరోగ్య మండలి జాబితాలను విడుదల చేసింది. ఆసుపత్రి భవనం, రంగు, గేటు, రోగాలు కూర్చోడానికి కర్చిలు డస్ట్ బిన్ మరుగుదొడ్లు త్రాగునీరు ఆసుపత్రిలోని ఫార్మసీ గది వైద్యధికారి గది అత్యవసర ప్రసూతి గది వైద్యుడి పనితీరు సిబ్బంది రోగులతో మాట్లాడే విదానము రికార్డుల నిర్వహణ పరిసరాల, పరిశుభ్రత పచ్చదనం స్వచ్ఛ భారత అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. ఇందులో భాగంగా 100 మార్కులకు గాను దేశాయిపేట పట్టణ ఆరోగ్య కేంద్రం 90.4శాతం ఉత్తీర్ణత సాధించిన జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు గుర్తింపు సర్టిఫికేట్ అందిస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ తెలిపారు. ఈ గుర్తింపుతో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ చర్ల మధుసూధన్, డాక్టర్ కే పద్మ శ్రీ, డాక్టర్ ప్రకాష్‌లకు స్థానిక కార్పొరేటర్లు కావటి కవిత రాజు యాదవ్, సురేష్ కుమార్ జోషి, బస్వరాజు కుమారస్వామి, ఆడెపు స్వప్న వీరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి భరత్ కుమార్, డాక్టర్ రవీందర్ జిల్లా క్వాలిటీ మేనేజర్ డాక్టర్ హరి కళ, సూపర్వైజర్ జన్ను కోర్నెల్‌లతో పాటు వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నన్నపునేని

ప్రభాతవార్త- పోచమ్మ మైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని కొత్తవాడ పద్మశాలు కమ్యూనిటీ హాల్‌లో జరిగిన దూబల రాజేందర్ తండ్రి లింగయ్య దశదిన కర్మకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీకి చెందిన పోలేపాక సధాకర్‌కు ఇటీవల కాలికి శస్త్రచికిత్స జరగగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ యెలగం సత్యనారాయణ, యెలగం శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం రాజ్ కిషోర్, డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్, ముఖ్య నాయకులు నంబి మురళీ, సుమంత్ పాల్గొన్నారు.



# రాజయోగం ద్వారా మానవాళికి మోక్షం

## -నగర మేయర్ గుండు సుధారాణి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



జీవితంలో సఫలత అనే అంశంలో భాగంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లకు ప్రత్యేకంగా బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో వరంగల్ శివనగర్‌లోని బ్రహ్మకుమారీస్ ప్రధాన కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యోగ, దైవచింతన, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని రాజయోగం ద్వారా మానవాళికి మోక్షం లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్, కావటి కవిత, గుండేటి నరేందర్, గుండు చందన, పోశాల పద్మస్వామి గౌడ్, ముఖ్య నాయకులు, ప్రముఖులు, పాల్గొన్నారు.




# వధూవరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ

రాయపర్తి, మార్చి 20, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని ఊకల్ గ్రామ బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ నాయకులు గౌని అఖిల్-శిరీష వివాహ వేడుకలో జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఘౌడిశెట్టి రామరావు, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య, ఉపసర్పంచ్ బైరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గన్నారం శివారులో క్షుద్ర పూజల కలకలం

రాయపర్తి, మార్చి 20, ప్రభాతవార్త



రాయపర్తి మండలం గన్నారం గ్రామ శివారులోని క్రాస్ రోడ్డు వద్ద కొండూరు నుండి వర్ధన్నపేట వైపు వెళ్లె ప్రధాన రహదారిపై సోమవారం తెల్లావారుజామున గుర్తు తెలియని వ్యక్తులు గుమ్మడికాయ, పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, గవ్వలు, బియ్యంతో క్షుద్ర పూజలు చేయడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు.


# కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేసిన ఎంపిపి

రాయపర్తి, మార్చి 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని తీర్మాలయాపల్లి గ్రామంలో ఇటీవల వివాహాలు అయిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం నుండి మంజూరు అయిన 100116 రూపాయల చెక్కును లబ్ధిదారులు అయిన తళ్లపెల్లి కొమురమ్మకు ఇంటికి వెళ్లి ఎంపిపి జినుగు అనిమి రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గజావెల్లి అనంత ప్రసాద్, పిఏసిఎస్ డైరెక్టర్ యాదగిరి, మాజీ సర్పంచ్ వసపాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మిక తీవ్ర గాయాలు

రాయపర్తి, మార్చి 20, ప్రభాతవార్త



మండలంలోని కొలనుపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు పల్లె శ్రీనివాస్ గౌడ్ వీదిలో భాగంగా కళ్ళు గీస్తూ తాటి చెట్టు దిగుతుండగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన మోకుజారి కింద పడగా పెద్దగా గమనించిన స్థానికులు హుటుహుటీన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు అని సమాచారం.

# పేపర్ లీకేజికి నైతిక బాధ్యత వహిస్తూ కేసీఆర్, కేటీఆర్‌లు రాజీనామా చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**



**నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త**

టీఎస్‌పీఎస్సీ లీకేజి కారణంగా రాష్ట్రంలో ఎంతో మంది నిరుద్యోగ జీవితాలు ప్రశ్నార్ధకంగా మారాయని పేపర్ లీకేజికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటీఆర్‌లు బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. పేపర్ లీకేజ్‌పై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఒక్క రోజు నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని అతిథి గృహం ముందు ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఒడ్డెపెల్లి నర్సింహరాములు అధ్యక్షతన దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్‌ఎస్ పాలన 8.5 ఏళ్లలో రాష్ట్రంలో నిరుద్యోగులు ఎన్నో అవస్థలు పడుతున్నారని నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే తపనతో ఎంతో మంది నిరుపేద నిరుద్యోగులు ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లకు పోతూ లక్షలు ఖర్చు పెట్టి కష్టపడి పరీక్షలు రాస్తే ప్రభుత్వ అసమర్ధత వలన పేపర్లు లీకేజీ కావడం శోచనీయమన్నారు. నిరుద్యోగుల పక్షాన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెవైఎం, ఎబివిపి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దీనిని రాజకీయ దృష్టితో చూస్తూ అడ్డుకోవడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జిగా ఉన్న జీవన్‌రావు కేటిఆర్, కవితలకు ఎంతో సన్నిహితుడని అన్నారు. లీకేజికి కారకులైన ప్రధాన ముద్దాయి రాజశేఖర్‌రెడ్డి మొదటి ముద్దాయి కాగా ప్రవీణ్ అనే వ్యక్తిని మొదటి ముద్దాయిగా చేయడం సరికాదన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 53వేల రిటైర్ ఉద్యోగాలు ఖాళీలు ఉంటే ప్రస్తుతం రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. గతంలో ఏదైనా శాఖలో తప్పు జరిగితే ఆ శాఖ మంత్రులు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసే వారన్నారు. ఔట్‌సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగం చేస్తున్న వ్యక్తికి పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో ఉద్యోగం ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కొంతమంది వేరే కారణాల చేత చనిపోతే ప్రత్యేక తెలంగాణ కోసమే ప్రాణాలు వదిలారని సెంటిమెంట్‌ను వాడుకొని అధికారంలోకి వచ్చారన్నారు. 2019 మార్చి ఇంటర్ పరీక్షా ఫలితాల్లో తప్పులు జరగడం వలన 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పడిపోతున్నాయని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సైతం దుర్భరంగా ఉందన్నారు. రాష్ట్రం నేడు ఐదు లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రాష్ట్ర డబ్బును ఆంధ్రా కాంట్రాక్టర్లకు దోచిపెడుతూ కేసిఆర్ కుటుంబం కనిష్టన్నకు కక్కుర్తి పడుతుందన్నారు. బడ్జెట్‌లో లిక్కర్ కోసం 8వేల కోట్లు గతంలో కేటాయిస్తే ఈ సారి 40వేల కోట్లు పెంచి మద్యం షాపులను పెంచి గ్రామాలలో బెల్టుషాపులను ప్రేరిపిస్తుండటం వలన నిరుద్యోగులు తాగుడుకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని దీనికి అంతటికి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ మూడో స్థానంలో ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పత్రికా రంగం, ఎలక్ట్రాన్ మీడియా రంగాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షం లేకుండా నియంతృత్వ విధానాలను అవలంభిస్తూ నియంత పాలన కొనసాగిస్తున్నాదన్నారు. రాభోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ దీక్షల్లో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంటి వీరప్రకాష్, నాయకులు చక్క రమేష్, చిలువేరు రజిని భారతి, డివిజన్‌లోని పలు మండలాల నాయకులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా విగ్రహం ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తాం

**- కల్లెపెల్లి రాజేందర్**




**నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త**

విశ్వప్రజాకవి గుర్రం జాషువా శాశ్వత నూతన కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేంత వరకు ఉద్యమిస్తామని దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, జేఏసీ కో కన్వీనర్ అందె రవిలు అన్నారు. సోమవారం పాఖాల కూడలిలో దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విశ్వ ప్రజాకవి గుర్రం జాషువా జంక్షన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వప్రజాకవి గుర్రం జాషువా శాశ్వత నూతన కాశ్య విగ్రహం ఏర్పాటు చేయుటకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకరించాలని కోరారు. గతంలోనే నర్సంపేట గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో విగ్రహ ఏర్పాటుకు సమావేశంలో సర్పంచ్, వార్డు సభ్యులందరు ఏకగ్రీవ తీర్మాణం చేయడం జరిగిందని, వరంగల్ జిల్లా కలెక్టర్, వరంగల్ ఎస్పీ, ఆర్అండ్‌బి ఎస్పీ వరంగల్ జిల్లా ఎలక్ట్రిసిటి డిపార్టుమెంట్ ఎస్సీ వరంగల్, పంచాయతీ రాజ్ డిపార్టుమెంట్ వరంగల్, జిల్లా అధికారులతో విశ్వప్రజాకవి గుర్రం జాషువా నిర్మాణ ప్రతంపై స్వయంగా సంతకాలు చేయడం జరిగిందని అదేవిధంగా ఆర్అండ్‌బి ప్రభుత్వ ప్రధాన అధికారి ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాల మేరకు డివిజన్ ఆర్అండ్‌బి అధికారులు. పాకాల జంక్షన్ విగ్రహ ప్రతిష్టాపనకు మార్కింగ్ ఇవ్వడం జరిగింది. నాటి నుండి నేటి వరకు విశ్వప్రజాకవి గుర్రం జాషువ జయంతులు వర్ధంతిలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం గీత కార్మికులు ఎమ్మార్పిఎస్ ఇరు పక్షాల మధ్య సర్దార్ పాపన్న విగ్రహ ఏర్పాటు, విశ్వ ప్రజాకవి గుర్రం జాషువా ప్రతిష్టాపన మధ్య గొడవ జరిగిందని ఇరువురిపైన పోలీస్ కేసు కూడా కావడం జరిగిందని సీఐ కొత్త దేవేందర్‌రెడ్డి, ఇరు వర్గాలను పిలిపించి మీరు ఒక అంగీకారానికి వచ్చినప్పుడు మాత్రమే అక్కడికి వెళ్లాలి తప్ప ఎవరు వెళ్లకూడదని చెప్పారు. తర్వాత నాగెల్లి వెంకటనారాయణ తరపున ప్రతినిధి బృందం కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ ప్రతినిధి బృందాల మధ్య ఒప్పంద పత్రం ఇరువురి అంగీకారంతో సంతకాలు చేయడం జరిగింది. పాకాల జంక్షన్‌పైన విశ్వప్రజాకవి గుర్రం జాషువా విగ్రహమును నిర్మించుకోవడంలో మాకు సహకరించగలరని ఎమ్మెల్యేకి దళిత ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తుంది. దళిత ప్రజా సంఘాలు జేఏసీ ఉద్యమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళితుల విద్యుత్ బిల్లు బకాయిలను రద్దు చేయాలి



**నల్లబెల్లి, మార్చి 20, ప్రభాతవార్త**

దళితుల విద్యుత్ బిల్లుల బయాకిలు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పరికి కోర్నెల్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు దళితుల జీవితాల్లో ఇప్పటి వరకు మార్పు రాకపోవడంతో పాటు ఆర్థిక ఎదుగుదల లేక కుటుంబాలు చితికిపోయి జీవన విధానం దుర్భరంగా కొట్టుమిట్లాడుతున్న పాలకులు మాత్రం సభలకు ఎన్నికల వాగ్దానాలకే పరిమితమై దళితుల జీవన విధానంలో మార్పు చేసే విషయంలో ఏ పాలకులు సైతం చేసింది ఏమి లేదన్నారు. అలాంటి అణగారిన వర్గాల్లో ఉన్న దళితులకు అన్ని సదుపాయాలు కల్పించవలసిన పాలకులు మారో మారు విద్యుత్ బిల్లుల రూపంలో తొక్కి పడేస్తున్నారన్నారు. ఈ సంఘటన బాధాకరం... 2014 సంవత్సరానికి ముందు, తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు దళితులకు సంబంధించిన విద్యుత్ బకాయి బిల్లులను వెంటనే ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు సంబంధిత శాఖ నుండి దళితులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇక నుండి దళిత కుటుంబాలకు ఉచితంగా 150 యూనిట్ల వరకు విద్యుత్ వాడకాన్ని అమలుపరిచి అదే విధంగా నూతనంగా విద్యుత్ శాఖ నుండి ఏర్పాటు చేసే విద్యుత్ మోటర్లు ఉచితంగా బిగించి 150 యూనిట్ల కంటే ఎక్కువ గనుక విద్యుత్‌ను వాడుకున్నట్లయితే మాత్రమే విద్యుత్ బిల్లులను వసూలు చేయాలి తప్ప అన్యాయంగా దళితులపై కావాలనే అధికారులు భారీ విద్యుత్ బిల్లుల దాడి చేసే ప్రయత్నం చేయడం మానుకోవాలన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించి బిల్లులను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పొడేటి సాగర్, నాగెలి ఏసేబు, కోయల కన్నయ్య, ఎంసిపిఐయు మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, పిల్లల రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులు అధైర్యపడొద్దు: ఎమ్మెల్యే పెద్ది



**దుగ్గొండి, మార్చి 20, ప్రభాతవార్త**

అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అడవిరంగాపురం చాపలబండ, మందపల్లి, పీజీతండా గ్రామాల్లో సోమవారం పరిశీలించారు. శనివారం రాత్రి అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న వరి, మిర్చి, మొక్కజొన్న, అరటి, నేలవాలిన, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల వద్దకు వెళ్లి నష్టపోయిన పంటలను చూశారు. ఏ రైతు కలత చెందవద్దు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా చేస్తామన్నారు. వ్యవసాయాధికారులు పూర్తి స్థాయిలో రైతుల పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలను పంపాలన్నారు. రైతుల నేలవాలిన పంటలను చూసి రైతులను ఓదార్చారు. అనంతరం అడవిరంగాపురం గ్రామంలో అకాల వర్షాలకు రేకుల ఇండ్లు పూర్తి స్థాయిలో కూలిపోయిన ఇంటిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొని ఓదార్చారు. మందపల్లి గ్రామంలో నలుగురు రైతుల అరటి చెట్లు మొత్తం నేలవాలిన రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా గుడి మహేశ్వరం గ్రామంలో రాంబాబు అనే రైతు ఆరు ఎకరాల మొక్కజొన్న పంటను అకాల వర్షాలకు పూర్తిగా నేలమట్టమైంది. నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిటిసి పిండి కుమారస్వామి, ఎంఆర్వో, సంపత్‌కుమార్, ఏవో దయాకర్, సర్పంచ్‌లు, కొండెం రమాదేవి విజేందర్‌రెడ్డి, మొగ్గం మహేందర్, రవీందర్‌నాయక్, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, సింగతి రాజన్న, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, సింగతి కార్తిక్, గంజి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూలిన స్లాబ్ తప్పిన ప్రాణాపాయం



**చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త**

ఇంటి పైకప్పు కూలి ప్రాణాపాయం తప్పిన సంఘటన మండలంలోని తోపనగడ్డతండా గ్రామంలో సోమవారం నెలకొంది. తండాకు చెందిన బాదావత్ రమేష్ అనే రైతు ఉదయం తన ఇంటి వరండా ముందు కూర్చొని భోజనం చేస్తున్నాడన్నారు. ఇదే క్రమంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో స్లాబ్ దెబ్బతిని ఒక్కసారిగా కూలిందన్నారు. దీంతో రమేష్ అప్రమత్తం కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. కాగా స్లాబ్ తలపై పడినట్లయితే ప్రాణాపాయం జరిగేదని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా వర్షాలతో దెబ్బతిన్న ఇండ్లకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

## సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడిగా కుమారస్వామి



**చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కాట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా చెన్నారావుపేటకు చెందిన మన్నెం వీరేందర్‌రెడ్డిలు ఎంపి కయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చట్టం యొక్క ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతం చేస్తామన్నారు. తమవంతు బాధ్యతగా జిల్లాలోని గ్రామాలు, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటి బాధ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రంథాలయం ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలి

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**
**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**

వెంకటాపూర్, మార్చి 20, ప్రభాతవార్త : గ్రంథాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అనా న్నరు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డితో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైబ్రరీలో ఉన్న పుస్తకాలను, పత్రికలను చూసి పరిశీలించారు. అనంతరం లైబ్రరీ లో పనిచేస్తున్న సిబ్బందికి గ్రంథాలయాన్ని సమయానికి తీస్తూ పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. డిమాండ్ ఉన్న పుస్తకాలను రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానికులను గ్రంథాలయం పనితీరును అడిగి తెలుసుకున్నారు. కొత్త పుస్తకాలు కావాలని, గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని స్థానికులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించి లైబ్రరీని తొందర్లోనే మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్, ఉపసర్పంచ్ జంగిలి సంపత్, ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కూరేళ్ల రామాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఆటోపై పడిన చెట్టు





**తృటిలో తప్పిన ప్రమాదం**
**ప్రయాణికులకు గాయాలు**
**ధ్వంసమైన ఆటో**

ఏటూర్నాగారం, మార్చి 20, ప్రభాతవార్త: ఏటూర్నాగారం చిన్నబోయినపల్లి జాతీయ రహదారిపై ప్రయాణికులతో వెళ్తున్న ఆటోపై చెట్టు విరిగి పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బొల్లికొండ శ్రీకాంత్ తన ఆటోలో 8 మంది ప్రయాణికులను ఎక్కించుకొని ఏటూర్నాగారం వైపు వస్తుండగా ఏటూర్నాగారం టూ చిన్నబోయిన పల్లి జాతీయ రహదారిపై వెళ్తున్న ఆటోపై ఆకస్మాత్తుగా రహదారి పక్కనే ఉన్న పెద్ద చింత చెట్టు ఆటో పై పడింది. దీంతో ప్రయాణికులకు గాయాలై తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆటో పూర్తిగా ధ్వంసమైంది. ఈ సంఘటనతో జాతీయ రహదారిపై గంట సేపు వాహనాలు నిలిచిపోయాయి. స్థానికుల సహకారంతో రోడ్డు క్లియర్ చేయడ జరిగింది.

## పంట నష్టానికి పరిహారం అందేలా చూస్తాం

**హార్టికల్చర్ అధికారి కళ్యాణి**



వెంకటాపూర్, మార్చి 20, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో హార్టికల్చర్ అధికారి కళ్యాణి సోమవారం మండల కేంద్రంలో పంటలను పరిశీలించారు. రైతు బంధు జిల్లా కమిటి సభ్యులు కూరెళ్ల రామాచారి, గ్రామసర్పంచ్ మేడబోయిన అశోక్ ఆధ్వర్యంలో ఆమె పంటలను పరిశీలించి మాట్లాడుతూ నష్టపోయిన రైతుల పరిస్థితి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తామని తెలిపారు. ఆమె వెంట రైతులు మిల్యూరి ఐలయ్య, రెడ్డి రాజమౌళి, అల్లాడి రాజేశ్వర్ రావు, యాదగిరి, బోదావారి. తోట సంపత్, భద్రయ్య, శంకర్, సాంబయ్య తదితరులు ఉన్నారు.

## పీఎంఆర్సీ భవనంలోకి గురుకుల బాలికల డిగ్రీ కళాశాల

ఏటూర్నాగారం, మార్చి 20, ప్రభాతవార్త: వరంగల్ సమీపంలోని ఒగ్లాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో ఏటూర్ నాగారంలోని పీఎంఆర్సీ భవనం లోకి మార్చినట్లు ఆర్సీవో రాజ్య లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ పీఎంఆర్సీ భవనాన్ని సందర్శి ంచినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. గురువారం నుంచి పీఎంఆర్సీ భవనంలో డిగ్రీ విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుజాత, పేకల్లీ మెంబర్లు శైలజ, ప్రీతియాదవ్, మౌనిక పాల్గొన్నారు.



# ఉద్యోగ సాధనే జీవిత లక్ష్యం కావాలి

**కష్టపడితే ఫలితం వస్తుంది. భుక్య దేవ్సింగ్**

మంగపేట మార్చి20, ప్రభాతవార్త: చదువుకున్న యువత ఉద్యోగ సాధనే జీవిత లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలకు సమాయత్తం కావాలని ఆవిధంగా కష్టపడితే ఉద్యోగం సంపాధించడం పెద్ద కష్టమైన పనేమీ కాదని భుక్య దేవ్సింగ్ మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) అన్నారు. సోమవారం మంగపేట మండలంలోని చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న యువతీ యువకులకు గ్రూప్-2, గ్రూప్-4కి ప్రిపేర్ అవుతున్న 120మందికి స్టడీ మెటీరియల్ను దేవ్సింగ్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ములుగు నియోజక వర్గంలో ఎంతో మంది యువతీ యువకులు ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉండి ప్రస్తుత పోటీ పరీక్షలకు కావాల్సిన స్టడీ మెటీరియల్ను అందిస్తున్నట్లు తెలిపారు. అనేక మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలకు సరైన మెటీరియల్ను ఎంచుకో లేక మెటీరియల్ కొనుక్కో లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని వారి వివరాలు సేకరించి నేరుగా వారందరినీ పిలిచి సోమవారం మంగపేట మండల కేంద్రంలో అందజేయడం జరిగిందని తెలిపారు. చదువుకున్న ప్రతీ ఒక్కరూ ఉద్యోగమే లక్ష్యంగా చేసుకుని కృషి చేయాలనిఆవిధంగా ముందుకు వెళ్ళాలని ఆయన పిలుపు నిచ్చారు. ఉద్యోగమే జీవితాన్ని నిలబెడుతుందన్న విషయాన్ని గ్రహించి మీ భవిష్యత్లో మీరు మీభవిష్యత్లో అనుకున్నది సాధించేంత వరకు తప్పకుండా తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. గత 2సంవత్సరాలుగా ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎంతో మంది విద్యార్థులకు నిరుద్యోగులకు అత్యంత విలువైన స్టడీ మెటీరియల్ను అందిస్తూ వారి బంగారు భవిష్యత్కు బాటలు వేస్తున్నాయని వారందరూ బాగా కష్టపడి చదివి ప్రయోజకులుగా ఎదగాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా స్టడీ మెటీరియల్ను తీసుకున్న విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ ఏజన్సీ మండలాల్లో నిరుపేద కుటుంబాల్లో పుట్టిన మాకు కనీసం పుస్తకాలు కూడా కొనుక్కోలేని దిక్కుతోచని స్థితిలో ఉన్న మాకు మాఉద్యోగ సాధన కోసం ఎంతగానో పయోగపడుతాయ న్నారు. మాభవిష్యత్ కోసం మా ఉద్యోగాల కోసం నియోజక వర్గ స్థాయిలో మీరు చేస్తున్న ఈకార్యక్రమానికి తప్పకుండా ఋుణపడి ఉంటామని వారు భుక్య దేవ్సింగ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు ప్రజల మధ్య ప్రజల మనిషిగా, ప్రజాప్రతినిధిగా ఉండేలా తప్పక తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజయేందర్రెడ్డి, సేవాలాల్ రాష్ట్ర నాయకులు రాహుల్, రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## నేడు ములుగులో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



ములుగు, మార్చి 20, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాలులో 21న ఆత్మీ యయ సమ్మేళన సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, మండల ఇంచార్జ్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, డీసీసీబి సభ్యులు, పీఏసీసీఎస్ చైర్మన్లు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, రైతు బంధు మండల అధ్యక్షులు, జిల్లా ప్రోటోకాల్ నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు, ఆత్మ చైర్మన్లు, దేవాదాయం చైర్మన్లు హాజరు కావాలని తెలిపారు. ఈ సమేవేశానికి ముఖ్య అతిథులుగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పర్యవేక్షకులు అరికె నర్సారెడ్డి హాజరవుతారని తెలిపారు.

## ప్రమాదవశాత్తు గీతకార్మికుడి గాయాలు

**పరామర్శించిన ముంజాల బిక్షపతి గౌడ్**

ములుగు, మార్చి 20, ప్రభాతవార్త : ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకరయ్య గౌడ్ తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి గాయాల పాలయ్యాడు. గాయాలపాలైన ఆయనను కుటుంబ సభ్యులు ములుగు ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు చికిత్స చేస్తున్నారు. విషయం తెలుసుకున్న గౌడ జేఏసి జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతావృత్తి ప్రమాదకరంగా మారిందని, రూ. 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట గౌడ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



## పాదయాత్రను విజయవంతం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు**



ములుగు, మార్చి 20, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటం ఆడుతుందని, పోడు భూముల సమస్యలను, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం లోని వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ నెల 25 న బయ్యారంలో చేపట్టిన పాదయాత్రకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు తెలిపారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25 న ప్రారంభమైన పాదయాత్ర 29 వ తేదీ వరకు ములుగు చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా సమితి సభ్యులు బండి నరసయ్య, వడి సారయ్య, జక్కుల అయిలయ్య, దర్ర గోపి, గుంజె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా మన ఊరు మనబడి నిర్మాణ పనులు





**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
మండలంలోని మన ఊరు మన బడి నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాలు నెరవేరడం కష్టమే అని మండల ప్రజలు పేర్కొంటున్నారు. దీనికి గల కారణం అధికారుల నిర్లక్ష్యం, గుత్తేదారుల అలసత్వం అని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఈనెల చివరీ వరకు పనులు పూర్తి అవ్వాలని కలెక్టర్ కృష్ణఆదిత్య గత రెండు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికి మండలంలోని మన ఊరు మనబడి నిర్మాణ పనులు చూస్తే వచ్చే నెల చివరి వరకు కూడా నిర్మాణ పనులు పూర్తి అయ్యే పరిస్థితులు లేవు. మండలంలోని ముప్పనపల్లి మండల పరిషత్ పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల, బుట్టాయిగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాల, గుర్రెవుల మండల పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, లక్ష్మీపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా జరుగుతున్నాయి. ముప్పనపల్లి మండల పరిషత్ పాఠశాలలో ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. ముప్పనపల్లి పాఠశాలలో భవనాల మేజర్, మైనర్ రిపేరింగ్ పనులు మొదలుపెట్టనేలేదు. డైనింగ్ హాల్, కిచన్ షెడ్, నీటి పంపు, మరుగుదొడ్లు, పాఠశాల ప్రహారీ గోడ పనులు నాణ్యత లోపంతో బీటలు భారీ ఎక్కిరిస్తున్నాయి. గుర్రెవుల మండల పరిషత్ పాఠశాలలో ప్రహారీ గోడ నిర్మాణం మొదటి దశలో ఉండగా, డైనింగ్ హాల్, కిచన్ షెడ్, టాయిలెట్స్ తదితర నిర్మాణ పనులు గుత్తేదారులు తమ ఇష్టారీతిలో నాణ్యత లోపంతో నత్తనడకన నిర్మాణ పనులు చేస్తున్నారు. బుట్టాయిగూడెం, లక్ష్మీపూర్ ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు మన బడి నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్నట్టుగా అధ్వానంగా పడి ఉన్నాయి. గతంలో మన ఊరు మన బడి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, మంత్రులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికి వారి ఆదేశాలను గుత్తేదారులు, అధికారులు ఖాతరు చేయకపోవడం వెనుకు అంతర్యం ఏమిటని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే మన ఊరు మన బడి నిర్మాణ పనులు పది రోజుల్లో పూర్తి అవ్వాలని ఉద్దేశంతో గుత్తేదారులు పనులను పూర్తిగా నాణ్యత లోపంతో నిర్మాణం చేపట్టే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు స్పందించి నిర్మాణ పనులకు అందుబాటులో ఉంటూ నాణ్యత లోపించకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఈనెల ఆఖరికి పూర్తి కావాలనే కలెక్టర్ ఆదేశాలు శూన్యమే

## నిర్లక్ష్యపు ధోరణిలో ఇంజనీరింగ్ సంబంధిత శాఖ అధికారులు

**పంచాయతీరాజ్, ఏఈ బీక్షపతి**

ఈ విషయమై ప్రభాతవార్త పంచాయతీరాజ్ ఏఈ భిక్షపతిని వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండలంలోని మన ఊరు మన బడి నిర్మాణ పనులు ఈనెల చివరి వరకు చేస్తాము, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.

# పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలగాలి

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్



**మహబూబాబాద్, మార్చి20, ప్రభాతవార్త:**
పోలీస్ వ్యవస్థపై ప్రతి ఒక్కరికి నమ్మకం కలిగేలా పోలీస్ అధికారులు విదులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రప్రవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమస్యలపై వెంటనే ఫోన్‌చేసి సంబందిత అధికారులకు సిఫారసు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. పిర్యాదుదారుల నుండి వచ్చిన పిర్యాదులను పరిష్కరించి సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజలకు ఎవైనా సమస్యలుంటే జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 11గంటల నుండి 2గంటల వరకు పిర్యాదుదారులు వారి సమస్యల పరిష్కారం కోసం కలవచ్చని తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి20 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో కేసీఆర్ రాక్షస పాలనను అంతం చేయాలని టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. సోమవారం ఇందిర మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంటలకు నష్టం వాటిల్లి రైతులు రోధనలు మిన్నంటుతున్నాయని పేర్కొన్నారు. అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే కేసీఆర్ లిక్కర్‌స్కామ్‌నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి చూపుతున్న శ్రద్ధ టీఎస్‌పీఎస్‌సీ పరీక్ష పత్రాల నిందితులను కాపాడే ప్రయత్నాలు మాని రైతుల పంట నష్టం చెల్లించి వారికి బాసటగా నిలువాలని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రైతులకు న్యాయం జరిగిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కంటితుడుపుసర్వేలు చేయకుండా పంటనష్టంపై నిజమైన సర్వేలు చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఇందిర డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోరాటం చేస్తామని ఇందిర హెచ్చరించారు. కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల నాయకులు మార్క శ్రీనివాస్, మహేందర్, సింగపురం నాగయ్య, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్ పాల్గొన్నారు.

# మండలాలకు చేరిన స్కూల్ యూనిఫాం క్లాత్

## జిల్లాకు 80,350 మీటర్ల బట్ట పంపిణీ

## వచ్చే విద్యా సంవత్సరం నాటికి దుస్తులు సిద్ధం

## ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని

## కమ్యునిటి మొబిలైజేషన్ అధికారి జి. సాంబయ్య

**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన యూనిఫాం క్లాత్ ముందస్తుగానే మండలాలకు చేరిందని జిల్లా విద్యాశాఖాధికారి జి. ఫాణిని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ఆకర్షణీయమైన యూనిఫాం ను విద్యార్థులకు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యూనిఫాం క్లాత్ పాఠశాలలకు పంపించి హెచ్.ఎం ల ఆధ్వర్యంలో కుట్టించి పాఠశాలల పున: ప్రారంభం రోజున అందిస్తామని అన్నారు. 2023-24 విద్యా సంవత ్సరం ప్రారంభానకి ముందే యూనిఫాంలు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మండల స్థాయిలో యూనిఫాంలు కుట్టడం కోసం తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందిన డీఈఓ తెలిపారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపిక చేయబడిన పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ క్రమంలో ఆకర్షణీయమైన యూనిఫాం కూడా ముందస్తుగా అందిస్తున్నట్లు ఆయన





తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లో అడ్మిషన్లు కూడా పెరుగుతాయని ఆయన ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా 466 ప్రభుత్వ పాఠశాలల్లో బాలురు 12,014, బాలికలు 11,097 మొత్తం 23,111 మంది విద్యార్థులు యూనిఫాం కుట్టించుటకు 80,350 మీటర్ల యూనిఫాం క్లాత్‌ను ప్రభుత్వం మండలాలకు పంపించినట్లు డీఈఓ తెలిపారు. అక్కడి నుండి పాఠశాలలకి పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం ఏకరూప దుస్తులు ఆకర్షణీయంగా కుట్టించేందుకు ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి జి. సాంబయ్య మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ బడుల రూపు రేఖలు మారుతున్నాయని, ఉచిత పాఠ్య పుస్తకాలు, నూతన యూనిఫాం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలతో పాఠశాలల ప్రగతి జరుగుతుందని తెలిపారు.

# పోటీపరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణ

## ఏబీవీ డిగ్రీ కళాశాలలో అన్ని ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**జనగామ టౌన్, మార్చి20 ప్రభాతవార్త :**
టీఎస్‌పీఎస్‌సీ పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణకోసం ఏబీవీ డిగ్రీ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వారు పరీక్షలకు హాజరయ్యేంత వరకు భోజనవసతి, స్టడీ రూమ్, స్టడీ మెటీరియల్



సమకూర్చాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సోమవారం ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఈ సౌకర్యాన్ని కల్పించారని, మన జిల్లాలో ఎస్సీ అభ్యర్థులు 60మంది, ఎస్టీ అభ్యర్థులు ఆరుగురు, బీసీ అభ్యర్థులు 25మంది, మైనార్టీ అభ్యర్థులు ఐదుగురు ఇప్పటికే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే 100మంది మొత్తం అభ్యర్థులకు కలిపి జూన్ 10వ తేదీ వరకు ఈ ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో విద్యార్థులు గ్రూప్ వన్ నుంచి ఫోర్ వరకు దరఖాస్తు చేసుకొని పోటీపరీక్షలకు సిద్ధమయ్యే వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ సోమవారం సంబంధిత విభాగాల అధికారులతో కలిసి ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి వారికి కావాల్సిన భోజన వసతి, లైటింగ్, స్టడీ మెటీరియల్ తదితర సౌకర్యాలు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వారిని ఆదేశించారు. కార్యక్రమంలో సీపీవో మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ అధికారి కొర్నెలియస్, బీసీ వెల్ఫేరన అధికారి రవీందర్, జిల్లా అధికారులు రామాచారి, కళాశాల ప్రిన్సిపల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన పంచాయితి కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

**వేలేరే ప్రభాతవార్త మార్చి 20:**
వేలేరు మండలంలోని లోక్య తండా గ్రామం ఏర్పడి ఐదు సంవత్సరాలు కావస్తున్నా గ్రామ కార్యాలయం లేదని అద్దె భవనంలో నడిపిస్తున్నామని గ్రామ సర్పంచ్ మురావత్ అనురాధ తెలిపారు. పంచాయితి కార్యాలయ నిర్మాణానికి ఐటిడిఎ ట్రైబల్ తరుపున 20 లక్షల నిధులు విడుదల ఆయ్యాయని స్థలం కోసం ఎదురు చూస్తున్న తరునంలో గ్రామానికి చెందిన మురావత్ సాంమయ్య(52) తండ్రి హరి సింగ్ తన వ్యవసాయ భూమినుండి 5గుంటల భూమిని గ్రామ నూతన పంచాయితి భవణానికి వితరణ చేసినట్లు తెలిపారు. ఇట్టి స్థలం తనకు తన వారసులకు ఎలాంటి హక్కులు ఉండబోవని అవసరమైన ధస్తావేజులు లిఖిత పూర్వకంగా ప్రజల సమక్షంలో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లలితా రమేశ్, మాజీ సర్పంచ్ తాపూర్వి బిక్షపతి, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆమడ దూరంలో సాకరాసికుంట

## యేడాదిగా కోనసాగుతున్న సాకరాసికుంట నాళా పనులు

## అండర్ రైల్వేగేట్ ప్రాంత వాసులపై కక్ష్య సాధింపు చర్యే

## తక్షణమే పనులు పూర్తిచేకుంటే కార్పోరేషన్‌ను ముట్టడిస్తాం

## వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీశ్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 20:** వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని ప్రదాన రహదారి సాకరాసికుంట నాళా నిర్మాణంలో యేడాదికాల జాప్యంపై ఈ ప్రాంత వాసులపై కక్ష్య సాధింపు చర్యలో భాగమేనని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీశ్ బాబు అన్నారు. సోమవారం అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని చిలువేరు రాజేందర్, 32వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఒంటెల ప్రసాద్, ఆద్వర్యంలో సాకరాసికుంట నాళా నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా కుసుమ సతీష్‌బాబు మాట్లాడుతూ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలో 32,33,39,40,41 డివిజన్లతో పాటు రంగశాయిపేట, ఆపై నుండి వచ్చే ప్రజలు సమారు ప్రతిరోజు లక్ష వరకు నిత్యం ఈ రోడ్డును గుమస్థాలు, హమాలీలు, లేబర్ కార్మికులు, విధ్యార్థులు, ఉధ్యోగులు వ్యాపార వాణిజ్య ఇతర ప్రజలు వాహనదారులు, ఆటోలు, స్కూల్ బస్సులు, ఆటో ట్రాలీలు రోజు సుమారు లక్ష వరకు ప్రజలు రాక పోకలు కొనసాగిస్తారని అలంటి వారికి ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. గతంలో కూడా ఇదే స్థలంలో నాళాను తవ్వి వదిలేశారని అప్పుడూ కొన్ని నెలలుగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇదే దారిన వెల్తా కూడా కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైందని కాదని అన్నారు. ఒక కార్పోరేటర్ కు ఎమ్మెల్యేకు తెలియకుండా జాతీయ రహధారిని తవ్వి కొన్ని నెలల తర్వాత పూడ్చడం సిగ్గుచేటని అన్నారు. కార్పోరేషన్ అధికారులు తూర్పు ఎమ్మెల్యే వెంటనే స్పందించి సాకరాసి కుంట నాళా మరమ్మతు నిర్మాణం పనులు పూర్తి చేయాలని లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుస్సా శివ ప్రసాద్, హరిబాబు, పనికిల శ్రీనివాస్, పొగాకు సమ్మయ్య, శ్యామల లల్మోణ్, సురేశ్, రాజయ్య, కుమారస్వామి స్థానిక ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 20:** మండల కేంద్రంలోని వీరనాయాణపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ చదిరం వసంత ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎంపిపి మేకల స్వప్న, ఎంపిడివో తూర్పాటి సునీత, ఎంపిటిసి బి.అనూషలు పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసేకోవాలని అన్నారు. అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రీడింగ్ గ్లాసులు రెటినా కు సంభందించిన పరీక్షలు నిర్వహిస్తారని ఇప్పటికి మండల కేంద్రంలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించామని అవసరమైన వారికి ప్రెస్‌కృప్షన్ గ్లాసులు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డా.శోభారాణి, ఎసిఓడి అనిత, పంచాయితి కార్యదర్శి సంధీప్,ఉపసర్పంచ్ పుల్లూరి వెంకట్రావు, పాల్గొన్నారు.

# ప్రశ్నాపత్రాలను కాదు కెసిఆర్ పాలనను రద్దుచేయాలి

## తెలంగాణ విధ్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరం

## స్వరాష్ట్రంలో ప్రజలు అవస్తలు పడుతున్నారు

## బంగారు తెలంగాణ ఎవరికొచ్చిందో విధ్యార్థులు గమనించాలి

## వరంగల్ తూర్పు నిరసన కార్యక్రమంలో బిజెపి వక్తలు

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 20:** సబ్బండ వర్గాలు తెలంగాణ ప్రజల పోరాటంతో 12వందల మంది ఆత్మబలిదానాలతో వచ్చిన తెలంగాణ ఎవరికి అన్నం పెడుతుందో ఆస్తులు ఎవరికి కూడబెడుతుందో తెలంగాణ విధ్యార్థిలోకం అలోచించాలని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పులో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆద్వర్యంలో నగరంలోని పోచమ్మమైధాన్ కూడలిలో టిఎస్‌పిఎస్సీ లీకేజిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా బిజెపి వక్తలు మాట్లాడుతూ

**కుసుమ సతీష్‌బాబు మాట్లాడుతూ:** తెలంగాణ అంటేనే కెసిఆర్ కెటిఆర్‌లే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఏం చేసినా నడుస్తుందనే అహంకారపు ధోరణీతో పాలన చేస్తున్నారని అన్నారు. టిఎస్‌పిఎస్సీ లీకేజితో నిరుధ్యోగుల జీవితాలను వదిలి లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న తన సోదరిని కాపాడోడానికి హస్తినకు వెల్లడం సిగ్గు చేటని అన్నారు. పేపర్ లీకేజిపై సంభందిత రాష్ట్ర మంత్రి వివరణ ఇవ్వాల్సింది పోయి ఏ సంభందం లేని కెటిఆర్ వివరణ ఇవ్వడంలో ఆంతర్యమేమిటో విధ్యార్థిలోకం ఆలోచించాలని అన్నారు.

**గంటరవికుమార్ మాట్లాడుతూ:** రాష్ట్రంలో దోరల పాలన దోంగల పాలన నడుస్తుందని గ్రూప్..1 ప్రశ్నాపత్రాలు భధ్రపరిచిన స్ట్రాంగ్ రూంలోకి ఇతరులు వెల్లడం చూస్తుంటే ప్రభుత్వం కనుసన్నల్లోనే లీకైనట్టు అనిపిస్తుందని అన్నారు. రిటేర్డ్ ప్రభుత్వ అధికారులతో డ్యూటీలు చేయిస్తుంటే నిరుధ్యోగుల పరిస్థితి ఏంటని వారి వయసు కాల పరిమితి ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిట్ విచారణ నిలిపి వేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అసలు ధోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**ఎర్రబెల్లి ప్రధీప్‌రావు మాట్లాడుతూ:** తెలంగాణలో విధ్యార్థిలోకం టిఎస్‌పిఎస్సీ లీకేజిపై రోడ్లెక్కి నిరసనలు చేస్తుంటే వివరణ ఇవ్వాల్సింది పోయి అక్రమ అరెస్టులు చేయించడం సిగ్గుచేటన్నారు. విధ్యార్థుల జీవితాలకంటే లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న తన కూతురు భవిష్యత్తు ఏం ఎక్కువేం కాదని అన్నారు. పేపర్ లీకేజిపై రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకుని కింది స్థాయి నిందితులను కాకుండా టిఎస్‌పిఎస్సీ కమీషనర్‌ను, తెరవెనుక ఉన్న అసలు పెద్దలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ:** తెలంగాణలో దోరల పాలన కులుంబ పాలన మాత్రమే నడుస్తుందని రాష్ట్ర ప్రజలను కెసిఆర్ ఎప్పుడో మరిచి పోయారని అన్నారు. రాష్ట్ర ప్రభత్వం నిర్వహించ తలపెట్టిన ప్రతీ ప్రిలిమినరీ ప్రవేశ పరీక్షలు లీకులు కానివి లేవని అన్నారు. విధ్యార్థుల బలి దానాలతో సిద్ధించిన స్వరాష్ట్రంలో నియమాల కోసం మలి ఉధ్యమం చేయాల్సి రావడం సిగ్గు చేటన్నారు. టిఎస్‌పిఎస్సీ భాగోతం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తెరవెనుక ఉన్న పెద్దలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రత్నం సతీస్ షా, అచ్చవిధ్యాసాగర్, కనుకుంట్ల రంజిత్, బాకం హరిశంకర్, పోట్టి శ్రీనివాసు గుప్తా, మార్టిన్ లూథర్, తాబేటి వెంకట్ గౌడ్, కందిమల్ల మహేశ్, గడల కుమార్, సమన్ ఖాత్రి, భైరి శ్యాం సుందర్, ముద్రాతి వెంకటేశ్వర్లు, సముద్రాల పరమేశ్వర్, ఆడేపు వెంకటేశ్వర్లు, బోడ విజయ్, కోమాకుల నాగరాజు, అంకాల జనార్ధన్, చిలువేరు రాజేందర్, కోట సతీష్, మంతెన అమ్రిష్, ఇనుముల అజయ్ ఒంటెల ప్రసాద్ బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





వరంగల్ వార్త

# పదవ తరగతి విధ్యార్థులు మనో ధైర్యంతో చదవాలి

## పరీక్షలు రాసే సమయంలో భయాన్ని విడనాడాలి... వివికె ఫౌండేషన్ సెక్రెటరి బిజెపి నాయకులు వన్నాల వెంకటరమణ




**వరంగల్ ప్రభాతవార్త మార్చి 20:** పదవ తరగతి చదువుకునే విధ్యార్థులు బోర్డు ఎగ్జామ్‌లో మనో ధైర్యంతో ఎదురుకోవాలని వివికె ఫౌండేషన్ సెక్రెటరి బిజెపి నాయకులు వన్నాల వెంకటరమణ అన్నారు. సోమవారం వన్నాల అరవింద్ కుమార్ (వివికె) ఫౌండేషన్ అధ్వర్యంలో పదోతరగతి చదువుకునే విధ్యార్థిని విధ్యార్థులకు వార్షిక పరీక్షలకు అవసరం అయ్యే అన్నిరకాల సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు చదివుకునే సమయంలో ఆధోళన చెందాల్సిన అవసరం లేదని ఉపాధ్యాయుల భోదించిన పాఠాలు ఎప్పటికప్పుడు పఠనం చేయాలని అన్నారు. ఎప్పుడు అయితే హోంవర్క్, పఠనం పెండింగ్‌లో ఉంటుందో అప్పుడే అందరిలో వెనక బడుతాం అని అన్నారు. వార్షిక పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఆందోళన పడకూడదని ఎప్పుడైతే టెన్షన్ పడుతామో అప్పుడు వచ్చింది మర్చిపోతామని ఎప్పుడైతే మనసును ప్రశాంతంగా ఉంచుతామో అప్పుడు మరిచిపోయింది గుర్తుకు వస్తుందని అన్నారు. పదో పరీక్షలో మంచి మార్కులు సాధించిన వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని విధ్యార్థులకు ఇంటర్ మొదటి రెండవ సంవత్సరంలో 50శాతం ఫీజును రాయితీ కల్పించ బడునని పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందించ బడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మాచర్ల చిన్నారావు, అపురూపు సాయి, వెంకన్న, కారంపూడి ఉమేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరవి పెట్టిన కూతురు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 20:** మండల కేంద్రంలోని పెంచికల పేట గ్రామంలో తండ్రికి కూతురు తలకొరవి పెట్టిన ఘటన చోటుచేసుకుంది. తన తండ్రి మృతి చెందిన విషయాన్ని కూతురు కన్నీరు పర్యంతమై వారి రోధన ఆకాశాన్ని అంటుకుంది. తండ్రికి కొరివి పెట్టిన సంఘటన చూసిన గ్రామ ప్రజలు స్థానికులు భందువులు సన్నిహతులు శోకసప్త సంద్రంలో మునిగారు. తండ్రికి కొరివి పెట్టిన వారిలో కూతుర్లు సర్పాల మల్లవ్వ, మేకల సారవ్వ, పెద్దబోయిన రాజవ్వలు ఉన్నారు.

# పశువుల టెండర్లో నియమ నిబందనలు అవసరం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 20:** మండల కేంద్రంలో ఉన్న పశువుల సంత టెండర్లో పాల్గొనే వారికి నియమ నిబందనలు అవసరం అని గ్రామ సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పశువుల సంతలో ఆరు నుండి పది లక్షల వరకు డిపాజిట్ చేస్తున్న క్రమంలో పాల్గొను వారు ఒక లక్ష డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. ఆనవాయితి ప్రకారం గత సంవత్సరం 12మంది నాల్గొన్నారని ఈ సంవత్సరం 62మంది పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామ పంచాయితీ తీర్మాణం ప్రకారం ప్రతి ఒక్కరూ పశువుల టెండర్లో నియమ నిబందనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం జరగాల్సిన టెండర్ మంగళవారం అనగా నేటికి వాయిద వేయడం జరిగిందని ఇవోఆర్‌డి రవి, కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు తెలిపారు.

# ఆస్తులు కూడబెట్టే ఆలోచన నాకు లేదు..!

## - మల్లన్న గండి ఎడమకాలువ పనులు ప్రారంభిస్తాం -ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి20 ప్రభాతవార్త :** ఆస్తులు కూడబెట్టవలసిన అవసరం తనకు లేదని, తాను నిజాయితీగా ఉంటానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ఎమ్మెల్సీగా నిజాయితీగా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. దేవాదుల ప్రాజెక్టును కేసీఆర్ ఆశీర్వాదంతో గోదావరి జిలాలతో సాగు నీరు అందించడం జరుగుతుందన్నారు. మల్లన్న గండి రిజర్వాయర్ కుడికాలువ ద్వారా ఐదువేల ఎకరాలకు నీరు అందించే పనులు చేస్తున్నామన్నారు. ఎడమ కాలువ పనులు మంజూరు అయ్యాయని, త్వరలోనే మల్లన్నగండి ఎడమ కాలువ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గౌరవెల్లి రిజర్వాయర్ ద్వారా చిల్పూర్ మండలానికి నీరు అందించే పనులు వందకోట్లతో ప్రారంభమవుతాయన్నారు. ఆయకట్టుపనులు కూడా తెలియని కొందరు ఈపనులు తామే తెచ్చాను అని చెప్పుకోవడం హాస్యస్పదం అన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా చేయూత ఇస్తున్నామని తెలిపారు. తాను పేదరికం నుంచి వచ్చానని, సేవ చేయాలనే కోరిక తప్ప ఆస్తులు కూడబెట్టే ఆలోచన తనకు లేదన్నారు. రాజకీయంగా బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తుందనే అక్కసుతో కేసులు పెడుతున్నారని మండపడ్డారు. కేంద్రంలో కేసీఆర్ సహాయంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎన్ని మనస్పర్థలు ఉన్నా నియోజకవర్గంలో కూడా పక్కనపెట్టి పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం 101మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను, ప్రజాప్రతినిధులకు 25కోట్ల అభివృద్ధి పనుల మంజూరు పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, సీనియర్‌నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ, రాపోలు మధుసూదన్‌రెడ్డి, కరుణాకర్‌రావు, పోగుల సారంగపాణి, అనుమాల మల్లేశం, బూర్ల లతశంకర్, రజాక్‌యాదవ్, మారజోడు రాంబాబు, అన్నం బ్రహ్మారెడ్డి, ఎలమకంటి నాగరాజు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

## -బీజేపీ ర్త్రాష ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి20 ప్రభాతవార్త :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు టీఎస్‌పీఎస్‌సీలో అక్రమాలకు బలైన నిరుద్యోగులకు భరోసాగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి అధ్యక్షతన స్థానిక బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గుండె విజయరామారావు, రాష్ట్రనాయకులు బొజ్జపల్లి సుభాష్, వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బొక్క ప్రభాకర్, అసెంబ్లీ కోకన్వీనర్ గురజాల వీరమన్నతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విజయరామారావు మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం కుంభకోణాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్, రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ పరీక్షపత్రాల లీకేజీతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేమని అడిగితే బీజేపీ ప్రభుత్వంపై బురదచల్లుతు రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా రాష్ట్ర ప్రజలు మేల్కొని కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శివునిపల్లి ఏకైక వార్డుసభ్యుడు బీజేపీ మండల అధికార ప్రతినిధి బూర్ల విష్ణు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్‌రెడ్డి, నియోజకవర్గ,పాల్గొన్నారు.

## బ్యాండ్ కళాకారులను ఆదుకోవాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి20 ప్రభాతవార్త :** సికింద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన బ్యాండు కళాకారులు తమ కళను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సుందరయ్య విజ్ఞానకేంద్ర పెద్దలు కళాకారులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందచేశారు. ఈసందర్భంగా సోమవారం కళాకారుల జనగామ జిల్లా ఆర్గనైజర్ రహీంపాషా మాట్లాడుతూ ఇప్పగూడెం గ్రామం బ్యాండ్ కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎండి.మదార్ ఆధ్వరనయంలో సికింద్రాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తమ కళను ప్రదర్శించడం ఆనందంగా ఉందన్నారు. కళలు కనుమరుగు కాకముందే రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. ఈ కళను ఆదరించకపోవడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడ్డాయని, కటిక బీదరికం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సంక్షేమానికి ఒక పథకాన్ని తీసుకవచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లలోతమకు అవకాశం కల్పించాలని, 50సంవత్సరాలు దాటిన కళాకారులకు పెన్షన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అన్నెపురాములు, డబ్బరాములు, సట్లసుధాకర్, కొలిపాక బాలచందర్, ఎండి.అఫ్జల్‌మియా, పోలాస పరమేశ్వర్, అనిల్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పవర్లూం సభ్యులకు అవగాహన సదస్సు



**కొడకండ్ల, మార్చి20 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో మంత్రి ఆదేశానుసారం మండలకేంద్రానికి మినీటెక్స్‌టైల్‌పార్కు జీవోజారీచేసిన తరువాత పవర్‌లూం సభ్యులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి ప్రాజెక్టు రిపోర్టు అందించేందుకు పద్మశాలీ భవన్‌లో సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. 300మంది సభ్యులచే వారి సమస్యలు మున్ముందు పార్కు ఏవిధంగా రూపుచెందాలి అనే విషయంపై ప్రాథమిక అవగాహనపై చర్చించారు. జీవో జారీ చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, దయాకర్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ జెడి, మాజీ ఓఎస్‌డీ, టీఎస్ సీఐవో శాంత, ఆర్డీవో వెంకటేశం, చారి, అడ్వయిజరి ఏడీ చౌడేశ్వరి, డీవో ఏడి సాగర్ తహసీల్దార్ చంద్రమోహన్, సర్పంచ్‌మండల పద్మశాలి అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, పవర్‌లూం సభ్యులు, అధ్యక్షులు సంఘం నాయకులు మసురం వెంకటనారాయణ, రమేష్, నవీన్, పాండురంగం, మోహన్, రాజు, వెంకటేశ్వర్లు, రాయపర్తి, తొర్రూరు, పెద్దవంగర, పాలకుర్తి పవర్‌లూం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం



**పాలకుర్తి, మార్చి20 ప్రభాతవార్త :** మండలకేంద్రానికి చెందిన చిలకమారి వెంకటేశ్ గత నెలలో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మరణించడతో ఆ కుటుంబానికి తోటి మిత్రులు చేయూత అందించారు. సోమవారం మండలకేంద్రంలోని విద్యాజ్యోతి పాఠశాలలో 2009 -10 విద్యాసంవత్సరానికి చెందిన తమతో చదువుకొని ప్రమాదంలో వెంకటేశ్ మరణించడంతో తోటి విద్యార్థులు రూ.45వేలు మృతుడు వెంకటేశ్ చిన్నకుమార్తె బాన్వికశ్రీ పేరిట సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వెంకటేశ్ భార్య వైష్ణవికి బాండ్‌ను అందచేశారు. తమతోకలిసి చదువుకున్న తోటి విద్యార్థులు ఆ కుటుంబానికి చేయూత అందించడంతో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు బండి ప్రశాంత్, జంపాల శ్రీకాంత్, పాఠశాల హెచ్‌ఎం వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు బండి సోమయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటర్ పరీక్షల్లో 237మంది విద్యార్థుల గైర్హాజరు

**జనగామ టౌన్, మార్చి20 ప్రభాతవార్త :** జనగామ జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ పరీక్షల్లో 237మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జిల్లాలోని 18సెంటర్లలో జనరల్ విద్యార్థులు మొత్తం 3475మందికి గాను 96మంది గైర్హాజరు కాగా, 3379 మంది విద్యార్థులు 97.24శాతంతో హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థుల సంఖ్యమొత్తం 1400మంది విద్యార్థులకు గాను 141మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 1259మంది విద్యార్థులు 89.93శాతంతో హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ అండ్ ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 4875మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 237మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో హాజరయిన విద్యార్థుల సంఖ్య మొత్తం 4638 విద్యార్థులతో 94.14శాతంగా తెలిపారు. కాగా సోమవారం జిల్లాకేంద్రంలో జరిగిన ఇంటర్ పరీక్షా కేంద్రాలు జనగామలోని గవర్నమెంట్ బాయ్స్ జూనియర్ కాలేజీ, సోషల్‌వేల్ఫేర్, తేజస్వీ జూనియర్ కాలేజీ, ఏబీవీ, ఎస్‌ఆర్ ఒకేషనల్ కాలేజీ, ప్రెస్టన్ కళాశాలను డీఐఈవో బైరి శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. అలాగే డీఈసి సభ్యులు కె.ఆంజనేయరాజు, వి.లలిత స్టేషన్‌ఘన్‌పూర్‌లోని గవర్నమెంట్ సోషల్‌వెల్ఫేర్ జూనియర్‌కాలేజీ, మోడల్ జూనియర్ కాలేజీలను సందర్శించి పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు జఫర్‌గడ్, దేవరుప్పుల, గవర్న మెంట్‌జూనియర్ కాలేజీలు, సోషల్‌వెల్ఫేర్ కళాశాలలను సందర్శించినట్లు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన మార్కెట్ వైస్‌చైర్మన్, డైరెక్టర్లు



**రఘునాథపల్లి, మార్చి20 ప్రభాతవార్త :** జనగామ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం సోమవారం నిర్వహించగా రఘునాథపల్లి మండలానికి వైస్‌చైర్మన్‌తోపాటు ముగ్గురు డైరెక్టర్లుగా నియమించబడ్డారు. ఈసందర్భంగా వైస్‌చైర్మన్‌గా మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికిచెందిన ముసిపట్ల విజయ్, డైరెక్టర్లుగా వెల్ది గ్రామానికిచెందిన నూనెముంతల యాకస్వామి, ఖిలాషాపురం గ్రామానికిచెందిన శివరాత్రి రాజు, నిడిగొండకు చెందిన మాల రాజు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా వారిని ఎమ్మెల్యేలు డాక్టర్ టి.రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీనాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**పాలకుర్తి, మార్చి20 ప్రభాతవార్త :**
టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్ వన్ పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమన్ అధ్యక్షతన నిర్వహించిన దీక్షా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం ఒక్క నియామకాన్ని కూడా నిబంధనల ప్రకారం చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్‌తో ఆటలాడుకుంటుందని అన్నారు. గ్రూప్ వన్ పేపర్ లీకేజీ వ్యవహారంలో వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని దీనికి బాధ్యత వహిస్తు సీఎంకేసీఆర్ కేటీర్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ చేశారు. ఇప్పటికైనా పరీక్షలు రాసిన నిరుద్యోగులకు లక్షరూపాయలు పరిహారం ఇచ్చి ఇప్పటినుంచైనా పరీక్ష నిర్వహించే వరకు అయ్యేటు



వంటి ఖర్చులు మొత్తం ప్రభుత్వం భరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పెద్దగోని సోమయ్య, దామోదర్‌రెడ్డి, దొంగరి మహేం దర్, రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, కమ్మగాని శ్రీకాంత్, ఉపేందర్, నవీన్‌రెడ్డి, పల్లెకుమార్, నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**జఫర్‌గడ్, మార్చి20 ప్రభాతవార్త :**
పాఠశాల అభివృద్ధికోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మంపేట ప్రైమరీ స్కూల్‌లో మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా రూ.30లక్షల విలువగల భవన నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ నాణ్యతతో నిర్మాణం పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లిల్లీమేరీ, మండల నోడల్ ఆఫీసర్ ఎండి.పర్వేజ్, ఎఈ కృష్ణారెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్, బీఆర్ఎస్ నాయకుడు ఇల్లందుల శ్రీనివాస్, అబ్బురబోయిన నాగరాజు, కుంభోజిశ్రీనివాస్, ఉప సర్పంచ్ రేణుక సతీష్, భూక్య మహేష్, నర్సింగోజు స్వామి, నూకల మల్లేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పెద్దిని సన్మానించిన మజీద్ కమిటీ



**నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త**
ముస్లిం మైనార్టీ శాధీ ఖానా కొరకు ఒక కోటి రూపాయలు మంజూరి చేసినందున ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ మహ్మద్‌పాషా, మున్సిపల్ కోఆప్షన్ షేక్ యాకుబ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. ఇర్ఫాన్, మజీద్ కమిటీ సదర్ మహ్మద్, అబ్దుల్‌నబీ, నాయబ్ రసూల్ కార్యదర్శి హబిబ్, కోశాధికారి అయూబ్, సయ్యద్, జీవిద్, షేక్ ఖాజాబాబా, ఎండి. ఖలీల్, ఖాజా మెడికల్ ఫక్రుద్దిన్, మౌలానా పాల్గొన్నారు.

## పోలీస్టేషన్‌కు చేరిన పదవ తరగతి ప్రశ్నపత్రాలు



**చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త**
ఏప్రిల్‌లో జరుగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు సెట్ 1 ప్రశ్నపత్రాలను పోలీస్టేషన్లో స్థానిక ఎస్ఐ ఎన్.లక్ష్మణమూర్తి సమక్షంలో స్ట్రాంట్ రూమ్‌లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూట్ 2 ఆఫీసర్లు కొర్ర సారయ్య, రమేష్‌బాబు, ఎస్కర్ట్ పోలీసులు విద్యాసాగర్‌రెడ్డి, రాజు, చీఫ్ కస్టోడియన్‌లు వెంకటరాం నర్సయ్య, ప్రసన్నలక్ష్మీ, డిపార్టుమెంట్ ఆఫీసర్లు ఉమా మహేశ్వర్, రజిని స్థానిక పోలీస్ సిబ్బంది రాజు, సీఆర్పి సంపత్, మేనేజయర్ యాదగిరి సిబ్బంది స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో గీతకార్మికులకు అన్యాయం



**నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త**
అకాల వర్షాలతో గీత కార్మికులకు అన్యాయం జరిగిందని మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. నర్సంపేట డివిజనల్లో గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాల కారనంగా తాటిచెట్ల గెలలు విరిగి గీత కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. భారీ వర్షాల కారణంగా నియోకవర్గంలో గ్రామాలలో గల తాటి వనాలను సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతాకార్మికులకు ముఖ్యంగా కల్లుపారే సీజన్ జనవరి నుండి జులై వరకు పొద్దాళ్ల సీజన్ అన్నారు. సంవత్సరానికి ఆరు నెలల సీజనల్‌లో అకాల వర్షాల కారణంగా పొద్దాటి తాళ్ల గెలలు విరిగి ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గెలలు విరిగి ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు జాతీయ విపత్తు క్రింద అప్కారి శాఖ అధికారులు తాటి వనాలను సందర్శించి విచారణ జరిపి నష్టపరిహారం, ఎక్స్‌గ్రేషియా మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల శ్రీరామ్‌గౌడ్, వల్లుల సారంగపాణిగౌడ్, సోల్తి రాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాంబాబుగౌడ్, సురేష్‌గౌడ్, రాజుకుమార్‌గౌడ్, సదానందం గౌడ్, చేరాలుగౌడ్, కుమారస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లి సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

**రఘునాథపల్లి, మార్చి20 ప్రభాతవార్త :**
మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ (పీఏసీఎస్)లో రూ.1.30కోట్లకు సంబంధించి ఆర్థిక లావాదేవీల విషయంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సోమవారం సొసైటీ డైరెక్టర్లు అయిన అయిత జయరాములు, కావటి భాస్కర్ యాదవ్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, బొల్లపల్లి సౌందర్య, జిట్టె వీరస్వామి, సల్లా దామోదర్‌రెడ్డి కలిసి కంచనపల్లి సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి మెజార్టీ సభ్యులు అంతా కలిసి ఆమోదించి వారంతా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అవిశ్వాస తీర్మానాన్ని జనగామ జిల్లా సహకార సంస్థ అధికారికి అందచేశారు.

# పాలకుర్తి వార్త

## గడపగడపకు తెలుగుదేశం

**రఘునాథపల్లి, మార్చి20 ప్రభాతవార్త :**



తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండల పరిధిలో శ్రీమన్నారాయణపురం గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షులు బొక్కరామచంద్రయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొంగరి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల మల్లేశం, మండల నాయకులు ఈర్యనాయక్, బైరగోని బాలయ్య, నకిరేత సత్తయ్య, బీరు యాదగిరి, సీనియర్ నాయకులు జి.సత్తయ్య, శ్రీను, వెంకటేశ్, పరుశరామ్ పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకోసమే కంటి వెలుగు



**పాలకుర్తి, మార్చి20 ప్రభాతవార్త :**
తెలంగాణలో అంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతున్నట్లు ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తొర్రూరు గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ నాగిరెడ్డి, గ్రామసర్పంచ్ నాయిని మల్లారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అంధత్వ రహిత తెలంగాణ మార్చుటకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని గ్రామంలో ప్రతీ ఒక్కరు పరీక్షలకు హాజరై అవసరమైన వైద్య సహాయాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్



**చిల్పూర్, మార్చి20 ప్రభాతవార్త :**
మండలంలోని చిన్న పెండ్యాల గ్రామ వాస్తవ్యులు, స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామ ఉపసర్పంచ్ నీల ఐలయ్య అల్లుడు శాగ సత్యనారాయణ ప్రమాద వశాత్తు మృతిచెందగా ఆయన భౌతికకాయాన్ని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనతోపాటు మండలపార్టీ అధ్యక్షులు రమేష్‌నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు హరిబాబు, ఇతర నాయకులు, పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డు పోస్టులను భర్తీచేయాలి

భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త

సింగరేణిలో ఖాళీగా ఉన్న పర్మినెంట్ సెక్యూరిటీ గార్డు పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 11 ఏళ్ల నుండి సెక్యూరిటీ గార్డుల నియామకాలు చేపట్టనందున అట్టి డిపార్ట్‌మెంట్‌ను ఎత్తివేస్తుందనే అనుమానాలు వస్తున్నాయని అన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణ విషయంలో సంస్థకు సుమారు 1000 మంది సెక్యూరిటి గార్డులు అవసరం ఉండగా ఇప్పటి వరకు ఎందుకు నియామకం చేపట్టడం లేదని ప్రశ్నించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం టీబీజీకేఎస్, ప్రాతినిధ్య సంఘం ఏఐటియుసి పైరవీలకు మాత్రమే పరిమితం అయ్యాయని, నూతన నియామకాల విషయం పట్టించుకోవటం



లేదని విమర్శించారు. కార్మికుల హక్కుల కోసం, సింగరేణి మనుగడ కోసం కనీసం స్ట్రక్చర్ మీటింగ్ సైతం నిర్వహించటం లేదని ఈవిషయంలో ఆయా సంఘాల ప్రశ్నించకపోవటం దారుణమని అన్నారు. పర్మినెంట్ కార్మికుల స్థానంలో సింగరేణి సంస్థ కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేపడుతుందని, వారికి సైతం సమాన పనికి సమాన వేతనం చెల్లించటం లేదని ఆరోపించారు. సెక్యూరిటి ఉద్యోగులకు నాణ్యత కలిగిన బూట్లు, డ్రెస్‌కోడ్ ఇవ్వటం లేదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్లబండి బాపు, జయశంకర్, కలకోటి లింగయ్య, శ్రీధర్, నరసయ్య, రవి పాల్గొన్నారు.

## సీసీఎస్ ఎస్‌హెచ్‌ఓగా పులి వెంకట్

భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ ఎస్‌హెచ్‌ఓగా పులి వెంకట్ సోమవారం పదవి భాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని చిట్యాలలో సీఐగా పనిచేసిన పులి వెంకట్‌ను పోలీస్‌శాఖ అధికారులు సీసీఎస్‌కు బదిలీ చేశారు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్‌హెచ్‌ఓగా భాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని, మహిళల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు. చిన్న పిల్లల అక్రమ రవాణా జరిగినా బాల్య వివాహాలు జరిగినా 8712658108 సంప్రదించాలని కోరారు.

## కోటంచలో మొక్కులు చెల్లించుకున్న బిఆర్ఎస్ నేత కూసన

భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త

బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నేత కూసన వీరభద్రం దంపతులు రేగొండ మండలం కోటంచలో శ్రీ లక్ష్మీనర్సింహస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన బిఆర్ఎస్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రీజినల్ సెక్రటరి, బాబుక్యాంప్ ఎంపీటీసీ కూసన వీరభద్రం దంపతులు, వారి కుమారుడు నరేందర్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లకి సేవతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ లక్ష్మీనర్సింహస్వామిని మొక్కుకున్నారు. పలువురు బందుమిత్రులు, స్నేహితులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కంటి వెలుగు పేద ప్రజలకు వరం

టేకుమట్ల, మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు పేద ప్రజలకు గొప్ప వరమని టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెల్లంపల్లి, రాఘవపూర్ గ్రామాలలో ఉచిత కంటి వెలుగు క్యాంపులను ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రాకంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు కండ్లు ఎంతో ముఖ్యం ప్రతి ఒక్కరు కండ్ల పరీక్ష చేయించుకొని ఒటి అద్దాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశాల పిఎస్సీ డాక్టర్ ఆశాజ్యోతి, ఎంపి ఓ సురేష్, సర్పంచులు మిట్టపల్లి వనమ్మ చంద్రకళ, నందికొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసి సంగి రవి, క్యాంపు డాక్టర్లు రవి, రాజకుమారి, ఆప్తోమెట్రిస్టులు రవికాంత్, తిరుపతి, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, సూపర్‌వైజర్ సంగీత డిఈవోలు రహీం పాషా, ప్రవీణ్, ఏఎన్ఎంలు రాజేశ్వరి, స్వరూప రేణుక పంచాయితీ కార్యదర్శులు అంగన్‌వ్వాడి టీచర్లు ఐకెపి సభ్యులు గ్రామ వార్డు సభ్యులు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

**అంబేద్కర్ సెంటర్‌లో బీజేపీ నిరసన దీక్ష**

భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టాలని బీజేపీ అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సోమవారం బీజేపీ ఆద్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై మాట్లాడారు. లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించి భాద్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన నిరుద్యోగులకు ఒక్కో అభ్యర్థికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అని, కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదని అనేక మాయ



మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక పోలీసులతో నిరుద్యోగ యువత చేస్తున్న ఉద్యమాలను అణచివేయటం తప్ప కేసిఆర్ సాధించింది ఏమి లేదని అన్నారు. నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించామని గొప్పగా చెప్పుకునే ఎంఎల్ఏ వెంకటరమణారెడ్డి నిరుద్యోగ యువత పక్షాన సీఎం కేసిఆర్‌ను నిలదీసే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఇటివల మున్సిపాలిటిలో నియమించిన 44 మంది నిరుద్యోగుల నుండి 3 లక్షల చొప్పున బిఆఎస్ నాయకులు వసూలు చేసింది నిజం కాదా అని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పారదర్శకంగా నియామకాలు జరుపుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు కన్నం యుగేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, రాష్ట్ర నాయకులు చదువు రాంచంద్రారెడ్డి, నాయకులు మోరే రవీందర్, సుంకరి మనోహర్, దొంగల రాజేందర్, ముడప అశోక్, రామక్రిష్ణ, సత్యవతి, రాజు నాయక్, మదుసూదన్‌రెడ్డి, దాసరి తిరుపతిరెడ్డి, సాంబయ్య, ఇచ్చంతుల విష్ణు, మాచర్ల రఘు, రఘునాధ్‌రెడ్డి, ఆసం సు రేష్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కంటివెలుగు శిభిరంను ప్రారంభించిన సర్పంచ్

భూపాలపల్లిరూరల్, మార్చి20, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామంలో సోమవారం కంటివెలుగు శిభిరంను సర్పంచ్ రమాదేవి ప్రారంభించారు. భూపాలపల్లి పిహెచ్‌సి డాక్టర్ కార్తీక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఒనపాకల రాజయ్య, ఉద్యోగులు భరత్, స్వరూప, ఆగమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పఖ్వాడాను విజయవంతం చేయాలి

టేకుమట్ల, మార్చి 20, ప్రభాతవార్త



ఐదవ విడత పోషణ్ పఖ్వాడాను విజయవంతం చేయాలని, టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, అంగన్‌వ్వాడి టీచర్లకు సూచించారు. సోమవారం ఎమ్మార్సీ బిల్డింగ్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు 20 నుండి వచ్చే నెల మూడు తారీకు వరకు జరిగే పోషణ పఖ్వాడా షెడ్యూల్ ప్రకారం ప్రతి ఒక్క అంగన్‌వ్వాడి టీచర్ ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని గర్భిణీ బాలింతలకు పిల్లల పెరుగుదల గురించి ఆడ పిల్లలకు రక్త హీనత గురించి అవగాహన కల్పించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వ్వాడి టిచర్స్ స్వప్న, భాగ్యలక్ష్మి, తిరుమల, వనమాల, నిర్మల, రమ్య, విజయ, పద్మ, చంద్రకళ, విమల, వరుణ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోదుడు ఠానునాయక్ వర్ధంతి

భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు జాటోత్ ఠాను నాయక్ 73వ వర్ధంతిని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లా డుతూ భూమికోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాడిన లంబాడీల ముద్దుబిడ్డ జాటోత్ ఠాను నాయక్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోరాట యోదుడు విగ్రహంను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# అకాల వానతో రైతన్న విలవిల-నెలకొరిగిన పంటలు

### -కౌలు రైతులకు శాపంగా మారిన ప్రకృతి వైపరీత్యం

మహబూబాబాద్ రూరల్,మార్చి 20,(ప్రభాతవార్త): రైతు ఆరుగాలం శ్రమించి తనకున్న భూమిలో వివిధ రకాల పంటలు సాగుచేస్తే గత రెండురోజుల క్రితం వచ్చిన అకాల వానతో తీవ్రనష్టం వాటిల్లింది. ఇందులో ముఖ్యంగా కౌలురైతులు ఏకరాల కొద్ది భూములు తీసుకొని మొక్కజోన్న పంటతోపాటు పలు రకాల పంటలు సాగుచేస్తే ప్రకృతి వైఫల్యంగా వచ్చిన భారీ వర్షాలకు పూర్తిగా నెలమట్టం అయ్యాయి. అదేవిధంగా గాలివానకు విద్యుత్‌స్థంభాలు పూర్తిగా విరిగి నెలకొరిగాయి. ప్రధానరహదారులపై చెట్లు విరిగిపడడంతో వాహనదారులకు, ప్రజలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా రాత్రివేళల్లో రోడ్లపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. అకాలవాన కురిసి



రెండు రోజులైనప్పటికీ కొన్ని ప్రాంతాలలో రోడ్లపై నెలకొరిగిన చెట్లను తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఇప్పటికీ అనేకచోట్ల రోడ్లపై చెట్లు నెలకొరిగి అలాగే పడిఉన్నాయి. దీంతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అకాలవానకు నెలకొరిగిన పంటలను పరిశీలించారు. వాతావరణశాఖ గతనాలుగు రోజుల క్రితం సుమారు ఐదురోజులపాటు భారీ వర్షాలు వస్తాయని హెచ్చరికలు కూడా జారీచేసింది. దీనికితోడు రైతులతోపాటు సామాన్యప్రజలు ఎంత అప్రమత్తంగా ఉన్నప్పటికీ



చేతికొచ్చిన పంటను కళ్లంలో ఆరబోస్తే అకాలవానకు తడిసి ముద్దయ్యాయి. అందులో ప్రధానంగా మొక్కజోన్న పంట పూర్తిగా చేతికిరాకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటసాగుకోసం వేళల్లో అప్పులు తెచ్చి సాగుచేస్తే తీరా నోటికి వచ్చే సమయంలో అకాలవర్షానికి ఇలా నెలమట్టం కావడం, తెచ్చిన అప్పులు తీర్చలేక ఏం చేయాలో అర్ధంకావడంలేదని ఇలాంటి సమయంలో ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు వేడుకుంటున్నారు.

# క్షయవ్యాధిపై అవగాహన సదస్సు

మహబూబాబాద్,మార్చి 20,(ప్రభాతవార్త): జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ మహబూబాబాద్ ద్వారా క్షయవ్యాధి నివారణపై వైద్యాధికారులకు, టిబి నోడల్ సూపర్‌వైజర్స్‌కి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిబి అలర్ట్ ఇండియా డాక్టర్ విశాల్ మాట్లాడుతూ.. టీబీ అనేది ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుంది, ఇది ఒక బ్యాక్టీరియా ద్వారా సంక్రమిస్తుందన్నారు. దగ్గినప్పుడు, గాలిద్వారా సంక్రమిస్తుందన్నారు. సరైన మందులను సరైన సమయంలో వాడడం వలన టిబిని నయం చేయవచ్చన్నారు. టిబి లక్షణాలు బరువు తగ్గడం, ఛాతిలో నొప్పిరావడం, బలహీనంగా, అలసటగా అనిపించడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఉమ్మిలో రక్తంపడడం, జ్వరం రావడం, ఆకలి మందగించడం జరుగుతుందని పవర్‌పాయింట్ ప్రజెంటెషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రోటీన్లతో కూడిన పోషకాహారం తీసుకుంటూ, బలవర్ధక ఆహారం తీసుకోవడం ద్వారా బరువు పెరుగడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం టీబీ చికిత్స తీసుకునే వారికి పోషకాహార నిమిత్తం



ప్రతినెలా రూ.500 ఆరునెలల పాటు ఇవ్వడానికి డిబిటి అనే పథకాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ మురళిధర్, డిప్యూటి మాస్‌మీడియా ఇంచార్జిన కెవి రాజు, టిబి కోఆర్డినేటర్ వెంకట్, భాస్కర్, అశోక్, శ్రీధర్, కృష్ణార్జునరావు, రామకృష్ణ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న భూములు మింగేస్తుంది ఎవరు..?

### -ఆక్రమించేది అధికారులేనా..

### -నిర్లక్ష్య నీడలో దేవాదాయశాఖ

కురవి,మార్చి 20,(ప్రభాతవార్త): ఒకప్పుడు భూములు కబ్జాలకు గురికాకుండా ఎవరి హద్దులు వారికే ఉండేవి. అలాంటిది గత కొన్ని నెలల నుండి ప్రభుత్వ భూములే కాదు ప్రైవేట్ భూములను కూడా కబ్జాచేస్తూ అడ్డువచ్చిన వారిపై ధౌర్జన్యాలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అయితే మహబూబాబాద్ నుండి కురవి,మరిపెడ ప్రాంతాలకు వెళ్లే జాతీయరహదారి సమీపంలో భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయ భూములు సర్వే నెంబర్ 78,79,169,88లలో సుమారు 3ఏకరాల 39గుంటల భూమి ఉంది. ఇలాంటి కోట్ల విలువ చేసే దేవాలయ భూమిని ఈమధ్యకాలంలో రెవెన్యూశాఖలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది వ్యక్తులు, మీడియా ముసుగులో విధులు నిర్వహిస్తున్న మరికొంత మంది కలసి కోట్ల విలువ చేసే దేవాలయ భూమిని దర్జాకు బినామీపేర్లపై పట్టాచేయించు కున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల విలువ చేసే దేవాలయ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ, దేవాదయశాఖ అధికారులు నిర్లక్ష్యం చూపడం వలనే ఇలాంటి ఆక్రమణలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరిచి అన్యాక్రాంతం అవుతున్న కురవి వీరభద్రస్వామి ఆలయ భూములను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కోరుతు న్నారు.

**-ఆలయ భూములను కాపాడుతాం: దేవాలయ అధికారి సత్యనారాయణ**

వీరభద్రస్వామి ఆలయ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని దేవాలయ అధికారి సత్యనారాయణ తెలిపారు.

## ఐదురోజుల యోగాశిక్షణ

మహబూబాబాద్,మార్చి 20,(ప్రభాతవార్త):



డైరెక్టర్‌ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాను సారం జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని జిల్లాపరిషత్, ప్రభుత్వ ఉన్నత, కెజిబివి, మోడల్‌స్కూల్‌లలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు ఐదురోజుల యోగా శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ.. దేనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి శారీరక, మానసిక ఆరోగ్యానికి, ధృడత్వానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ ఈ నెల 25వరకు ప్రతిరోజు ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వ్యాయామ ఉపాధ్యాయుడు యోగాశిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణకు కో ఆర్డినేటర్‌గా జ్యోతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్, పుష్పలీల, వెంకటేశ్వర్లు, చాంప్లానాయక్, శ్రీనివాస్, రాజకుమారి, ప్రవీణ్‌రెడ్డి, వ్యాయామఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్యవివాహనాలను అరికట్టాలి

మరిపెడ,మార్చి 20,(ప్రభాతవార్త):



బాల్యవివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత అని చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్ అన్నారు. సోమవారం వ ు ని ా ఎా లి ట కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మాధూరి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు చైల్డ్‌లైన్‌పై అవగాహన కల్పించారు. వెంకటేష్ మాట్లాడుతూ.. విద్యార్థినులపై ఎవరైనా వేదింపులకు పాల్పడితే 1098నెంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21సంవత్సరాలు నిండినతర్వాతనే వివాహాలు జరిపించాలన్నారు. పిల్లలను ఎవరైనా వేదిస్తే ఫోక్సో చట్టం కింద కేసునమోదు చేసి వారికి శిక్షపడేవిధంగా చేస్తామన్నారు. చైల్డ్‌ట్రాకింగ్ పిల్లల అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం 1956సంవత్సరంలో పి ఐ టి ఏర్పడిందన్నారు. మొబైల్‌తో అనేక మోసాలు జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సదస్సులో రామ్మోహన్, అరుణ, కళ్యాణి, సాయి, శ్రీశైలం, శైరి తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## నక్క ప్రాణాలను కాపాడిన నేనుసైతం

మహబూబాబాద్ రూరల్,మార్చి 20,(ప్రభాతవార్త):



అడవిలో జీవించే ప్రాణిల్లో నక్క ఒకటని ప్రమాధవశాత్తు ఓ రైతు వ్యవసాయ బావిలో నక్క పడగా ఈ విషయం తెలుసుకున్న నేనుసైతం స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యురాలు మహ్మద్ సుమ కాపాడిన సంఘటన సోమవారం మండలంలోని గడ్డిగూడెం గ్రామంలోని భూక్య విష్ణు అనే రైతు వ్యవసాయ బావి వద్ద జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆదివారం ప్రమాధవశాత్తు వ్యవసాయ బావిలో పడిపోగా వెంటనే గ్రామపంచాయతీ అధికారులు సమాచారం ఇవ్వగా సుమ రైతుతో కలసి వెంటనే వ్యవసాయ బావివద్దకు వెళ్లి రైతుల సహకారంతో బావిలో పడ్డ నక్కను బయటకు తీసి ప్రాణాలను కాపాడింది.

## పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలి




మహబూబాబాద్,మార్చి 20,(ప్రభాతవార్త): పశువులకు వైద్యసేవలు అందిస్తూ నిరంతరం పాడిపరిశ్రమ అభివృద్ధికి పాటుపడుతున్న పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో పశుమిత్రల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో కీలకపాత్ర పోషించే పాడిపరిశ్రమలకు సంబందించి గత 8సంవత్సరాలుగా పశువులకు వైద్యసేవలు అందిస్తున్న పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించకుండా రాష్ట్రప్రభుత్వం వెట్టిచాకిరి చేయించడం బాధాకరం అన్నారు. పశుమిత్రల సేవలను గుర్తించి వెంటనే వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని, గుర్తింపుకార్డులు ఇవ్వాలని, గ్లౌజ్‌లు, మెడికల్ కిట్‌లు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశుమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొత్త రజిని, కొత్త శారద, నాయకురాళ్లు రూప్సీ, కవిత, జ్యోతి, గౌతమి, పుష్ప, ఉమ, హేమలత, అరుణ, ఉపేంద్ర, రజిత, శోభ, మంగమ్మ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



మహబూబాబాద్, నెహ్రూసెంటర్,మార్చి 20,(ప్రభాతవార్త): ఎస్సీ హాస్టల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. సోమవారం హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ఏడు నెలలుగా హాస్టల్ వర్కర్లకు వేతనాలు చెల్లించడం లేదని, విషయాన్ని సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారులు నిధులు లేవనే పేరుతో జాప్యం చేస్తున్నారన్నారు. స్పందించిన కలెక్టర్ తక్షణమే వారి వేతనాలు విడుదల చేస్తామని హామి ఇచ్చారు. అలాగే పిఎఫ్ ఎస్ఐ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ సక్రమంగా చెల్లించడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్‌వర్కర్ యూనియన్ నాయకులు తప్పెట్ల వీరన్న, వెంకట్, నారాయణ, వసంత, గట్టయ్య, ఉష, కళావతి, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## - ఎమ్మెల్యే రెడ్యానాయక్

*దంతాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గత రెండురోజుల క్రితం వచ్చిన గాలివానకు నెలరాలిన మామిడికాయలను, వరి,మొక్కజోన్న ఇతర పంటలను అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆందోళన చెందోద్దని వెంటనే సంబందిత శాఖ అధికారులు పంటనష్టంపై అంచనా వేసి నివేదిక సిద్ధం చేయాలని, నేనుకూడా ఒక రైతునేనని రైతు కష్టాలు ఎంటో నాకు తెలుసని ఇలాంటి సమయంలో ఆదుకుంటామన్నారు. ఆయన వెంట నాయకులు జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి ఒలాద్రి ఉమ, రైతుసమితి మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, సోసైటిచైర్మన్ రాము, మండల వ్యవసాయ అధికారి కుమార్, ఎంపిడివో విజయలక్ష్మి, తహాశీల్దారు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్, సురేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న మెక్కజొన్న పంట పరిశీలన

*నెల్లికుదురు, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలో వివిద గ్రామాల్లో ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి పంటనష్టపోయిన మొక్కజొన్న రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, తహాశీల్దార్ యోగీశ్వర్‌రావు, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డిలు మండలంలోని జామతండా గ్రామపంచాయతీ పరిధిలో ఆకాల వర్షానికి దెబ్బతిన్న మెక్కజొన్న పంట పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రైతులు ఆదైర్య పడోద్దని, పంటదెబ్బతిన్న ప్రతిరైతు వ్యవసాయ విస్తరణ అధికారులతో ఎంత నష్టపోచిందనే విషయాన్ని నమోదు చేయించుకోవాలని,పూర్తి చేసిన తరువాత నివేదికను ఉన్నాతిధికారులను అందచేయడం జరుగుతుందని, ప్రభుత్వం న్యాయం చేస్తుందని భరోసా కల్పించారు.

### తొర్రూరులో..

తొర్రూరు ః గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టిపిసిసి మాజీ సభ్యులు



సోమేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్‌కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల వరి,మొక్కజోన్న, మిరప,మామిడి, జామ తోటలు పూర్తిగా రైతుకు ఉపయోగం లేకుండా ఉన్నాయని ఇలాంటి సమయంలో ప్రభుత్వం అధికారులతో అంచనాలు వేయించి నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కుటుంబం నుండి వచ్చిన రహుల్‌గాంధీని విమర్శించే అర్హత బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని హితవుపలికారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు చెవిటి సుధాకర్, నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, తాళ్లపెల్లి బిక్షంగౌడ్, నలమాస సాంమ్మయ్య, శ్రీనివాస్, బచ్చలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపంధ ఆధ్వర్యంలో...

డివిజన్ వ్యాప్తంగా గత మూడురోజులుగా కురిసిన భారీ వడగాండ్ల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంధ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. లక్షల్లో పంటసాగుకు పెట్టుబడిపెట్టి సాగుచేస్తే ప్రకృతి వైపరిత్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని పెర్కొన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలు, వెంకన్న, అక్బర్, వీరు తదితరులు పాల్గొన్నారు.

### రైతులను ఆదుకోవాలి..

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతులు తదితరులు ఉన్నారు.

### నర్సింహుపేటలో..

నర్సింహులపేట ః ఆకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి పార్లమెంట్ పరిశీలకులు కొండపెల్లి రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఆకాల వర్షాలతో పంటనష్టపోయిన మిర్చి, మొక్కజొన్న, మామిడి, నువ్వులు, వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....రైతులు ఆరుగాలం కష్టపడి చేతికందే సమయంలో ప్రకృతి బీభత్సంతో పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని,ఈ క్రమంలో పంటనష్టంను అంచనావేసి ఎకరాకి రూ.50వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రనాయకులు ప్రేమ్‌చంద్‌వ్యాస్, డోర్నకల్ ఇంచార్జీ వెంకటేష్ నాయక్, టిడిపి నాయకులు శ్రీకాంత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టం నివేదికను ప్రభుత్వానికి అందించాలి : ఎమ్మెల్యే రెడ్యానాయక్

*నర్సింహులపేట, మార్చి 20, ప్రభాతవార్త*



అధికారులు తక్షణమే పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి అందించాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో వీచిన గాలులు, ఆకాల వర్షాలతో పంటనష్టపోయిన మిర్చి, మొక్కజొన్న, మామిడి, నువ్వులు, వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వెంటవెంటనే వ్యవసాయ అధికారులు రైతులకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికను ప్రభుత్వంనుకు అందించేందుకు సత్వర కృషిచేయాలని, తాము ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి రైతులకు న్యాయం జరిగిలా తమవంతు బాద్యత నిర్వహిస్తామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు మైదం దేవేందర్, తొర్రూరు ఏఎంసీ మాజీ చైర్మెన్ టేకుల యాదగిరిరెడ్డి, జిల్లా అర్టికల్చర్ అధికారి సూర్యనారాయణ, తహశీల్దార్ వివేక్, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, ఎంఏఓ రామకృష్ణ, రైతుబంధు జిల్లా సభ్యులు సురేష్, సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, రామన్నగౌడ్, పంచాయతీ కార్యదర్శి మద్ది వినోద్, రైతులు వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని శుభ్రతగా ఉంచే విధంగా చర్యలు

*తొర్రూరు రూరల్, మార్చి20, ప్రభాతవార్త*

డివిజన్‌కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో ప్రతి ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచే విధంగా ప్రతి ఒక్కరు సహకరిం చాలని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 3,12,15 వార్డులల్లో సిబ్బందితో తిరిగి ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బంది, అధికారులు ఎప్పటికప్పుడు పట్టణ శుభ్రతపై చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఏఈ రంజిత్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టంపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి

*తొర్రూరు రూరల్, మార్చి20, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ప్రధానంగా వరి, మొక్కజోన్న, మిర్చి, మామిడి పంటలకు తీవ్రంగా రైతులు నష్టపోయారని వెంటనే అధికారులు పంటనష్టంపై నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లాపరిషత్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ సూచించారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. అకాల భారీ వర్షాలకు పూర్తిస్థాయిలో పంటలు దెబ్బతిన్నాయని ఇలాంటి సమయంలో అధికారులు నిర్లక్ష్యం చూపకుండా పంటలను పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచనల మేరకు గ్రామస్థాయిలో రైతుసాగుచేసిన పంటల వద్దకు వెళ్లి నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగేంద్రప్రసాద్, ఎంపడివో కుమార్, వ్యవసాయ అధికారి కుమార్, మండల వైస్ ఎంపిపి శ్యాంసుందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె అంకూష్, ఎంపి టిసిలు యాకయ్య, అచ్చమ్మ, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# పోలీసుల దాడుల్లో నల్లబెల్లం స్వాధీనం

*నెల్లికుదురు, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో సోమవారం స్థానిక ఎస్సై రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసులు గుడంబా స్థావరాలపై దాడులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూగ్రామంలో నిర్వహించిన దాడుల్లో 5వందల లీటర్ల గుడంబ పానకం, 2క్వింటాళ్ళ నల్లబెల్లం, 2 కిలోల పటిక, 5లీటర్ల గుడంబను పట్టుకుని నిందితులైన బానోతు మంగ్యా, బానోతు గోర్యా, బానోతు మాలి, బానోతు ధర్మలపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

# స్వయం పరిపాలన దినోత్సవం

*నెల్లికుదురు, మార్చి 20, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ ప్రైమరి పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపాద్యాయులుగా ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవంను నిర్వహించారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కమిటీ చైర్మెన్ కుమ్మరికుంట్ల మౌనేందర్ ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ..... నేడు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్న ఈ పాఠశాలలో విద్యార్థులు చిన్నవారైనప్పటికి వివిద నైపుణ్యాలతో చాల చక్కగా స్వయం పాలన దినోత్సవంను నిర్వహించిన చిన్నారుల ప్రదర్శ ఆమోఘం అన్నారు. నిజజీవితంలో క్రమశిక్షణతో చదువుకుని బావి భారత పౌరులుగా ఎదిగి, ఉన్న ఊరు, చదువుకున్న పాఠశాల, విద్యా నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని అశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం ఇంద్రసేనారెడ్డి, ఉపాద్యాయులు బొమ్మరాతి సాయిలు, లక్ష్మన్, శ్రావణి,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సభ్యులకు శిక్షణ

*దంతాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త*



మరుగుదొడ్ల వినియోగం ప్రభుత్వ కార్యాలయాల్లో ద్రవ్య వ్యర్థాల సక్రమ నివారణ, ప్లాస్టిక్ నిర్మూలన పలు అంశాలపై సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, డ్వాక్రా మహిళలు, ఆశా, అంగన్వాడీ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు నలుగురి సభ్యులతో కూడిన బృందానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లాప్రజాపరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని సభ్యులకు పలు అంశాలపై శిక్షణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పొందిన సభ్యులు గ్రామాలకు వెళ్లి గ్రామసభల ద్వారా పారిశుధ్యంపై ప్రణాళికలు తయారుచేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఒలాద్రి ఉమ, సోసైటి చైర్మన్ రాము, రైతుసమితి మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, పంచాయతి అధికారి అప్సర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త
మండలంలో రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు వివిధ గ్రామాలలో దెబ్బ తిన్న మక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్, ఆర్డీఓ కొమురయ్యలు సోమవారం స్థానిక అధికారులతో కలిసి వేరువేరుగా పరిశీలించారు. ప్రధానంగా ఈనెల 18 రాత్రి బలమైన గాలులతో కురిసిన వడగళ్ల వాన మండలంలోని పలు గ్రామాలలో భీభత్సం సృష్టించిన విశయం తెలిసిందే. దీని వల్ల చిన్నఎల్లాపురం, భూపతి పేట, సీతానాగారం, వెంగంపేట, గుండెంగ, గాజులగట్టు, పొనుగోడు, రాములుతండా తదితర గ్రామాలలో ప్రధానంగా మక్కజొన్నతో పాటు వరి, మిర్చి, ప్రత్తి, మామిడి పంటలు దెబ్బ తిని రైతులు నష్టపోయిన విశయం కూడా తెలిసిందే. కాగా ఆ తెల్లవారే మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కొన్ని చోట్ల మక్కపంటను పరిశీలించి అధికారులను అప్రమత్తం చేసిన క్రమంలో సోమవారం వీరిద్దరు అధికారులు



మండలంలో పర్యటించారు. మండలంలోని గుండెంగ, పొనుగోడు, రాములుతండా గ్రామాలలో పర్యటించిన జిల్లా వ్యవసాయాధికారి ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న మక్కజొన్న పంటక్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి పంట నష్టంపై ఎలాంటి ఆందోళన చెందవద్దని, పంటనష్టం వివరాలను పూర్తి స్థాయి లో సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజే స్తామని ధైర్యం చెప్పారు. మండలంలో మొత్తం 6850 ఎకరాల్లో మక్క పంట సాగవుతుండగా వర్షం కారణంగా 1500 ఎకరాల్లో పంట నష్టపోయినట్లు తెలిపారు. డీఎఓ వెంట మండల వ్యవసాయాధికారి రాకేష్, ఎఇఓ విజేందర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని చిన్నఎల్లాపురం ప్రాంతంలో దెబ్బతిన్న మక్కజొన్న పంటలను మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య స్థానిక తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణిలతో కలిసి పరిశీలించారు. సంబంధిత రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పంట నష్టం సర్వే నిర్వహించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**తహసిల్ కార్యాలయంలో సమీక్ష:**
మండలంలో పంటల నష్టంపై సర్వే నిర్వహించే విశయంపై సోమవారం గూడూరు తహసిల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ రోజారాణి, మండల వ్యవసాయాధికారి రాకేష్‌తో సమావేశం ఏర్పాటు చేసి ఎన్యుమరేషన్ సర్వేపై చర్చించి కార్యాచరణ రూపొందించినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి రక్షణ లేదు

కేసము ద్రం, మార్చి 20, ప్రభాతవార్త
తెలంగాణ రా ష్ట్రంలో ప్రజా స్వామానికి రక్షణ లేకుండా పోయిందని తీన్మార్ మల్లన్న టీం జిల్లా ఉపాధ్యక్షుడు రవిచంద్ర అన్నారు. కేసముద్రంలో సోమ వారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ హైదరాబాద్‌లోని తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ కార్యా లయంపై బిఆర్ఎస్ నాయ కులు దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రశ్నించే గొంతుకలపై దాడులు చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. మీడియా సంస్థలపై దాడులు జరగడం ప్రజాస్వామ్యంపై దాడులు జరగడమేనన్నారు. ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్న తీన్మార్ మల్లన్న వంటి వారిపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. గతంలో కూడా క్యూన్యూస్ కార్యాలయంపై దాడు లు జరిగిన సంఘటనపై పోలీసులు ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టులు చేయకపోవడం సిగ్గుచేట న్నారు. తెలంగాణ పోలీసులు ప్రజాస్వామ్య సంస్థలపై దాడులు జరుగుతుంటూ చేతులు ముడుచుకొని కూర్చుంటు న్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వా నికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, తీన్మార్ మల్లన్నపై దాడులకు పాల్పడితే ఆయన టీం చూస్తూ ఊరుకోబో దన్నారు. రాజ్యాంగ బద్ధంగా సంక్ర మించిన చట్టాలతో గూండాలకు జవాబు చెపుతామన్నారు.



# రైతుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత

**-చైర్మన్ సత్యనారాయణ రెడ్డి**

చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త
రైతు సభ్యుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని సొసైటి చైర్మన్ ముద్దస్వామి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 66వ సాధారణ మహాసభలను సోమవారం నిర్వహించారు. మొదటగా సహకార గీతం పాడిన తర్వాత సీఈఓ చిట్టే రవి మహాసభ నివేదిక,సమావేశ తీర్మానాల ఆమోదం,జమ చెల్లింపులు పరిశీలించి ఆమోదించారు. 2023, 2024 అంచనా బడ్జెట్ ఆమోదించుకు గురించి అధ్యక్షుడి అనుమతితో రైతులకు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు అందించే యూరియా అంచనాలకు మించి తెప్పించారని రైతుల పట్ల నిర్లక్ష్యం వహించలేదని అన్నారు. సొసైటీ సంబం ధించిన కేసుల తోగటి మూడు సంవత్సరాలుగా కేసులు చుట్టూ తిరగడమే సరిపోతుంది అని సమాధానం ఇచ్చారు. కాగా సొసైటీ మాజీ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు అల్లాడుతున్నారని సహకార సంఘం ద్వారా ఒక ఎకరానికి ఎన్ని బస్తాలు యూరియా రైతు వేసినాడో కనీసం యూరియా ఖర్చులు కట్టించి రైతులను సంఘం



ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా న్యాయంగా సొసైటీ వ్యవస్థాపకులు కంది వీరారెడ్డి అయితే సంఘం ప్రతిపాదనలో అరశనపెల్లి వెంకట శ్వరరావు పేరును ఎలా ప్రస్తావిస్తారని అన్నారు. త్వరలో వ్యవస్థాపకులు కంది వీరారెడ్డి కాంశ్య విగ్రహాన్ని స్థాపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పత్తి నాయక్, వైస్ చైర్మన్ చింతగింది వంశీ, సర్పంచ్ కుండే మల్ల య్య, ఎంపీటీసిలు, డైరెక్టర్లు, మహిళ డైరెక్టర్లు, రైతులు పాలకవర్గం సిబ్బంది పాల్గొన్నారు.

## మైనింగ్ డిడికి ఫిర్యాదు

గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త
మండలంలోని స్టోన్ క్రషర్లు, ఇటుక బట్టీల నిర్వహణపై విచారణ జరిపించాలని వరంగల్ మైనింగ్ డిడికి ఫిర్యాదు చేసినట్లు ఎల్హీపిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ తెలిపారు. ఈమేరకు సోమవారం వరంగల్ డిడి కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. మండలంలో కొన్ని స్టోన్ క్రషర్లు అనుమతులు లేకుండా నడుస్తున్నాయని, అదేవిధంగా అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని, యధేచ్ఛగా మొరం తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తన వినతిపత్రంలో ఆరోపించినట్లు రామన్ననాయక్ తెలిపారు. ఈ వ్యవహారాలపై నిఘా పెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని మైనింగ్ డిడిని కోరినట్లు రామన్ననాయక్ స్థానిక విలేకరులకు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన వైస్ ఎంపిపి

చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త
మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం క్రింద ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చెన్నారావుపేట వైస్ ఎంపిపి, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డిలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ చెన్నారావుపేట గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అధికంగా నిధులు మంజూరు చేయించారని, గ్రామంలో పూర్తిగా అంతర్గత రహదారులు, సీసీ రోడ్లుగా మారుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొడిశాల సురేందర్, సుదర్శన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాజు, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## 865 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి



కేసముద్రం, మార్చి 20, ప్రభాతవార్త
ఇనుగుర్తి మండల కేంద్రంలోని హైస్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు 865 మందికి అమ్మానాన్న ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంజి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా తల్లి రుణం తీర్చుకోలేనిదని, అమ్మను మించిన ప్రేమ మూర్తి ఈ ప్రపంచంలోనే లేదని అన్నారు. ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. గంజి శ్రీనివాస్‌రెడ్డి తల్లి ఉపేంద్రమ్మ మూడవ వర్థంతి సందర్భంగా సోమవారం ఆయా పాఠశాలల్లో నోటు పుస్తకాల పంపిణీ ప్రక్రియ చేపట్టగా సర్పంచ్ దార్ల రాంమూర్తితో కలిసి ఆయన వాటిని విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ విజయలలిత, హైస్కూల్ ఇంచార్జి హెచ్ఎం గోపి, ఎంపిటిసి పింగిలి రజితశ్రీనివాస్, కల్ల నర్సింహారెడ్డి, పప్పుల వెంకన్న, క్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి

**సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ**

గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త
అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సర్వే నిర్వహించి నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎఐకెఎంఎస్ నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజే సారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడగళ్ల వాన వల్ల మండలం లోని పలు గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను నష్టపోయారని అన్నారు. పంట నష్టంపై అధికారులతో సత్వరమే సర్వే జరిపించి మక్కజొన్న ఎకరాకు రూ.50 వేలు, మిర్చిపంటకు రూ.లక్ష, ఇతర చిరుధాన్యాల పంటలకు రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. వర్షాల వల్ల చనిపోయిన రైతులకు, పశువులకు కూడా పరిహారం చెల్లించాలన్నారు. పంటల సర్వేపై ప్రభుత్వం సత్వరమే స్పందించి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, నర్సయ్య, వజ్జయ్య, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త
మండలంలో వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి మాలోతు రవీందర్ కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మదనాపురం శివారు దూపతండాలో దెబ్బతిన్న మక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం వల్ల పంటలు దెబ్బతిన్న రైతులు ఒక్కొక్కరికి రూ.70 వేల నుండి రూ.లక్ష వరకు నష్టపోయారన్నారు. వెంటనే అధికారులతో పంట నష్టం వివరాలను సర్వే జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతు సంక్షేమం కొరకు పాటుపడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఈ సమయంలో రైతులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నాయకుడు శ్రీను పాల్గొన్నారు.

# పంటనష్టంపై నివేదికలు అందించాలి

## జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, మార్చి20, ప్రభాతవార్త:**

అకాల వర్షాలకు కోల్పోయిన పంటల వివరాలపై నివేదికలు తక్షణం అందజేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టక్ క్యాంపు కార్యాలయం నుండి అకాల వర్షాలకు జరిగిన పంటనష్టంపై సంబందిత రెవెన్యూ, వ్యవసాయశాఖ, ఉద్యానవన తదితర శాఖల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అకాలవర్షాలకు పంటలు, ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, కూలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్స్ మరామత్తులు వెంటనే చెపట్టి విద్యత్తు సరఫరా నిలిచిన ప్రదేశాలను తక్షణం సందర్శించి పునరుద్దరించాలన్నారు. జిల్లాలోని తొర్రూరు, దంతాలపల్లి, పెద్దవంగర, నెల్లికుదురు, కేసముద్రం, గూడూరు, కురవి, బయ్యారం మండలాల్లో పంటనష్టం వివరాలు ఇస్తూ గూడూరు మండలంలో ప్రాణనష్టం జరిగినట్లు, పెద్దవంగర మండలంలో చనిపోయిన పాడిపశువుల వివరాలు అందించాలన్నారు. మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్రవిచారణతో నివేదికలు అందించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, ఆర్డివోలు కొమురయ్య, రమేష్, ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవి, డిపీఓ లపై మండిపడుతున్న కార్యదర్శులు

**వార్త కథనంపై పలువురి ప్రశంసలు**

**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా మంగపేట మండలంలో పనిచేసి పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్‌కు కారణమై డబ్బులు డిమాండ్ చేసి వారి పొట్టకొట్టిన కుర్ర చిరంజీవి మరియు మరో జిల్లా స్థాయి అధికారిపై వార్త దినపత్రికలో వచ్చిన కథనంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ వార్త కథనంపై చర్చ కొనసాగుతుంది. ఇటీవల స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలోని శివుని పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఓ కాంట్రాక్టర్ వద్ద రూ. 50 వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి అడ్డంగా దొరికిన కుర్ర చిరంజీవి గతంలో ఆయన మంగపేట, ములుగు మండలాలతో పాటు స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో ఆయన చేసిన అక్రమాలను వార్త జిల్లాటాబ్లాయిడ్‌లో సోమవారం ప్రచురితమైంది. దీనితో ఆయన బాధితులు స్పందించడంతో పాటు మేధావులు, విద్యావేత్తలు వార్త కథనంపై ప్రశంసల జల్లులు కురిపించారు. చిరంజీవి, డీపీఓ బాధితులు ప్రభాతవార్తకు తగిన ఆధారాలతో మరింత సమాచారం అందజేసేందుకు ముందుకు వచ్చారు. చిరంజీవితో పాటు అప్పటి డిపిఓ లపై మంగపేట మండలంతో పాటు ములుగు జిల్లాలోని బాధిత పంచాయతీ కార్యదర్శులు మండిపడుతున్నారు. మంగపేట మండలంలో అప్పట్లో పనిచేసిన ఈఓపీఆర్డీ కుర్ర చిరంజీవి, అప్పటి డీపీఓ తమను డిమాండ్ చేసిన డబ్బులు, వారిచ్చిన వివరాలను ప్రభాతవార్తకు అందించేందుకు ముందుకు వచ్చారు. అయితే వీరిద్దరి బాధితుడు ఆంజనేయులు చిరంజీవిపై, డిపిఓల పై హై కోర్టులో కేసు వేయడంతో పాటు హెచ్ఆర్‌సిలో కేసు వేయడం జరిగింది. మంగపేట మండలంలో సర్పంచులు లేకపోవడంతో వారి ఆటలు, అక్రమాలు ఇష్టారీతిలో జరిగాయి. లక్షలాది రూపాయలు వక్రమార్గంలో వసూలు చేసి సొమ్ము చేసుకున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో వీరి వ్యవహారంపై వార్త దినపత్రికలో మరిన్ని కథనాలు ప్రచురితం కానున్నాయి.



పంచాయతీ కార్యదర్శుల

ఉసురు తగిలింది

వేధింపులు, లక్షల్లో అక్రమ వసూళ్లు

మంగపేట వయా ములుగు టూ జనగాం

9 మంది కార్యదర్శులకు సస్పెన్షన్‌కు కారకుడు

ఎట్టకేలకు శివునిపల్లి ఏసీబి దాడిలో దొరికి సస్పెండ్

ములుగు, మార్చి 19, ప్రభాతవార్త : ఆయనొక పంచాయతీ కార్యదర్శి. అందునా జూనియర్ పంచాయతీ కార్యదర్శి. వక్ర మార్గాన ఇంచార్జ్ ఈఓపీఆర్డీవోగా బాధ్యతలు. సాయమని వచ్చిన వారిని గుట్టు చప్పుడు కాకుండా వేధించడం ఆయన నైజం. జిల్లా పంచాయతీ అధికారితో కుమ్మక్కై నీకు సగం. నాకు సగం అనే రీతిలో లక్షల రూపాయల అక్రమార్జన. తనతో పనిచేసే పంచాయతీ అధికారులని కూడా చూడకుండా డీపీఓతో కుమ్మక్కై సస్పెన్షన్ చేయించడం.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు పలు మండలాలకు చెందిన బాధితులు విన్నవించుకున్నారు. బచ్చన్నపేట మండలానికిచెందిన ముద్రకోల కవిత తాను నిరుపేద, ఒంటరి మహిళ అని తనకు జీవనోపాధికోసం అంత్యోదయ రేషన్‌కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా, రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన బిట్ల విఠల్ తాను వందశాతం వికలాంగుడిని తనకు దివ్యాంగులకు కల్పించే రుణసదుపాయం కల్పించి కిరాణం జనరల్ స్టోర్స్ సబ్సిడీ రుణం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామానికిచెందిన కండ్లగోల బుచ్చయ్యతన కబ్జాలో కలిగిన భూమిపై ధరణి ద్వారా పాసుబుక్కులు ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. జనగామ మండలం వడ్లకొండ గ్రామానికిచెందిన గుండె రేణుక తాను పాత కార్యాలయంలో స్వీపరుగా పనిచేశానని, ఇప్పుడు తనను కొత్త కాంట్రాక్టర్ పనిలో నుంచి తీసేసారని మళ్లీ తన జీవనోపాధికోసం ఏదైనా కార్యాలయంలో స్వీపర్ ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, లింగాలఘణపురం మండలం కుందారం గ్రామానికిచెందిన ఆర్.లక్ష్మి తనకు తెలియకుండా తనభూమిని అక్రమ పట్టా చేసుకున్నారని, ఆ పట్టాను రద్దుచేసి తన పట్టా చేయాలని కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్త 56దరఖాస్తులు వచ్చాయని ఇందులో అధిక శాతం రెవెన్యూశాఖకు చెందినవిగా ఉన్నాయని, ఈ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పెద్ద ఎత్తున వినతులు

## నెలల గడిచిన పరిష్కరించని అధికారులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియాలోని వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 83 ఫిర్యాదులు రాగా విభాగాల వారిగా ఉన్నతాధికారులు అందించిన ఫిర్యాదులు వివరాల ప్రకారం ఇంజనీరింగ్ విభాగం 10, టౌన్ ప్లానింగ్ విభాగం 32, పన్నుల విభాగం 08, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 06, నీటి సరఫరా విభాగం 07 గా వెల్లడించారు. ముఖ్యంగా ప్రతి సోమవారం ప్రజావాణిలో ప్రజల నుండి అందుకుంటున్న వినతులలో టౌన్ ప్లానింగ్ విబాగంపై వస్తున్న ఫిర్యాదులకు అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడం నెలలు గడిచిన చర్యలు తీసుకోకపోవడం అంతేకాకుండా సమస్యలకు పరిష్కారాలు చూపకపోవడం అదేవిధంగా నగరంలో అనధికారిక నిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతినిధులకు తోడుగా బల్దియా అధికారుల నుండి సిబ్బంది వరకు దోచుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినబడుతుంటే ఫిర్యాదులకు పరిష్కారాలు ఎలా దొరుకుతాయని ఫిర్యాదుదారులు మండిపడుతున్నారు. ప్రతివారం ప్రజావాణిలో ప్రజలకు మాయమాటలతో కాలం వెళ్ళబుచ్చుకుంటూ బల్దియా అధికారులు సిబ్బంది పై స్వీకరించిన ఫిర్యాదులను తోసి వేయడం వారు కూడా చూద్దాంలే అనేధోరణిలో నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం లేదని ప్రతి వారం ప్రజావాణిలో బాధితులు ఆగ్రహంతో మొరపెట్టుకోవడం సహజంగా మారింది. ప్రజలు ఇచ్చిన వినతులకు పరిష్కారాలు చూపడంలో బల్దియా ఉన్నత అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని చెప్పకనే చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, ఎస్.ఈ లు కృష్ణరావు, ప్రవీణ్ చంద్ర, సిహెచ్ ఓ శ్రీనివాస్ రావు, సిటీ ప్లానర్ వెంకన్న, డి.సి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎం.హెచ్.ఓ.డా.రాజేష్, ఎం.హెచ్.ఓ..డా.జ్ఞానేశ్వర్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**భూపాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప హుండీ ఆదాయం రూ.3,23,886లు



**వెంకటాపూర్, మార్చి 20, ప్రభాతవార్త :**

ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాయలం హుండీ లెక్కింపు సోమవారం జరిపారు. మొత్తం ఆదాయం రూ. 3,23,886 లు వచ్చాయి. అందులో నోట్ల ద్వారా రూ.3,09,170 లు రాగా, నాణేముల ద్వారా రూ. 14,869 లు వచ్చాయి. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఈఓ బిల్ల శ్రీనివాస్, పరిశీలకులు డి. అనిల్ కుమార్, అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్, ఆర్.ఐ రమేష్, సంతోష్, సాంబయ్య, గైడ్‌లు విజయ్ కుమార్, వెంకటేష్, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జరయ్యారు. అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఆర్వో కూతాటి రమాదేవి హాజరయ్యారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ నేరుగా స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 36 దరఖాస్తులు రాగా అందులో 15 రెవెన్యూ శాఖకు సంబంధించినవి, జిల్లా అభివృద్ధి శాఖకు సంబంధించినవి 7, ఇతర శాఖలకు సంబంధించినవి 14 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖల అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో నాగ పద్మజ, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, డివైహెచ్ఓ విజయ భాస్కర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఎంవిఐ శ్రీనివాస్, డివైఎస్ఓ వెంకటరమణా చారి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.